నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
25 జూలై
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్



# డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన ఎమ్మెల్యే చదలవాడ

- నియోజకవర్గంలో సమస్యల పై డిప్యూటీ సీఎంకు నివేదిక అందజేత
- సానుకూలంగా స్పందించిన పవన్ కల్యాణ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌ను మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. ముఖ్యంగా కోటప్పకొండ ఘాట్ రోడ్డు, కోటప్పకొండ చుట్టు రోడ్లు అనుసంధానం చేసేందుకు దాదాపు రూ.30 కోట్లు పైగా అవసరమవుతుందని వివరించారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుధ్యం, సాగునీటి కాలవల్లో పూడిక తొలగింపు లాంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామీణ ప్రాంతాలంటే రాష్ట్రాభివృద్ధికి అత్యంత కీలకమని, అటువంటి ప్రాంతాల అభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలిచే బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అదే సమయంలో కోటప్ప కొండ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు శాఖమురి రామూర్తి ఉన్నారు.

# చంద్రబాబు అంటే అభివృద్ధి.. జగన్ అంటే అరాచకం

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గం స్థానిక మార్కెట్ సెంటర్ హిందూ కాలేజీ కూడలి లో విద్యార్థులతో కలసి పార్లమెంట్లో కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు మంజూరు చేసినందున ధన్యవాదాలు తెలిపుతూ బుధవారం ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థులతో కలసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు అమరావతి రాజధానితో ముడిపడి ఉందన్నారు. ఇది అమరావతికి కొత్తగా సూర్యోదయం అని ఎమ్మెల్యే నసీర్ అభివర్ణించారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని చెప్పారు. నేడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎన్డీఏ కూటమి అమరావతిని పూర్తిస్థాయిలో నిర్మిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు., అమరావతి రాజధాని నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటులో రూ. 15 వేలకోట్లు మంజూరుచేయడం హర్షించదగ్గ పరిణామం ఈ నిధులు.అమరావతిలో రాజధాని నిర్మాణానికి దోహదపడుతుందని చెప్పారు. తద్వారా హైకోర్టు, శాసనసభ, ఇంకా అనేక మైన భవన సముదాయాలను నిర్మించుకోవచ్చని చెప్పారు. తద్వారా విద్యార్థులకు యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చని దీంతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని ఎమ్మెల్యే విద్యార్థులకు చెప్పారు. ఉంటుందని,కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సూచిక అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రలో, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కేంద్ర బడ్జెట్లో కేటాయించడం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు

మిగతా 2వ పేజీలో








# సృష్టిలో ప్రతిజీవి అద్భుతం - ప్రతి పుట్టుక అద్వితీయం..

- కృత్రిమంగా గర్భధారణ చేసే వైద్య విధానాలు..
- మానవాళికి అందుబాటులో ఉన్న అద్భుత చికిత్సలు..
- నేడు వరల్డ్ ఐవిఫ్ దినోత్సవం..

4 లో

.నేడు వైద్య రంగంలో వంధ్యత్వానికి చికిత్స చేయడం ఈ యుగంలో గొప్ప పురోగతి, శాస్త్ర సాంకేతిక మార్పుగా పరిగణించవచ్చు. పూర్వం సంతానం లేని వారు తమకు జీవితంలో తల్లిదండ్రులు అయ్యే యోగం లేదని సరిపెట్టుకునేవారు. కానీ ఇప్పుడు వైద్యశాస్త్రం మరింత అభివృద్ధి చెందింది. కృత్రిమంగా గర్భధారణ చేసే వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయి. మానవాళికి అందుబాటులో ఉన్న అద్భుత చికిత్సలలో ఒకటిగా, ఐ వి ఎఫ్ అనేది సంతానోత్పత్తి చికిత్స లో ఉన్న ఏకైక రకం, ఇది గుడ్లు లేదా పిండాలు, స్పెర్మ్‌లను నేరుగా మార్చే సహాయక పునరుత్పత్తి సాంకేతికత యొక్క ఒక రూపంగా భావించవచ్చు.




## ప్రతి గ్రామంలో ఎంఆర్పీఎస్ నూతన జెండా ఆవిష్కరణలు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ



**ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ :** మహా జననేత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో నూతన జెండా ఆవిష్కరణలు, ఎంఆర్పీఎస్, అనుబంధ సంఘాల నూతన నిర్మాణాలు ఎజెండాగా ముందుకు వెళ్లాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంఆర్పీఎస్, ఎంఎస్ పి, అన్ని అనుబంధ సంఘాల సమావేశం బుధవారం ఇబ్రహీంపట్నంలో జరిగింది. ఈ సమావేశానికి మంద వెంకటేశ్వరరావు మాదిగ, కోటా దానియేలు మాదిగ, పేరెల్లి ఎలీషా మాదిగ ముఖ్య అతిథులుగా హాజరుకాగా ఆదూరి నాగ మల్లేశ్వరరావు మాదిగ, కోక్కిలిగడ్డ సువర్ణ రాజు మాదిగ సభ అధ్యక్షత వహించారు. సభ అనంతరం లివిశ్వ నరుడు,కవి కోకిల, పద్మభూషణ్ గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి గంటేడి సుజాత నాయుడు, కొల్లూరి బసవ మాదిగ, లింగాల నరసింహులు మాదిగ, కాంపటీవెంకటేశ్వరరావు మాదిగ, నూక పోగు యేసు మాదిగ, పేటేటి కిషోర్, మంద వేణు, మాతంగి దావీదు, ఇంజమూరి విష్ణు, బంక రాజు, పసుమర్తి దినేష్, గంద్రపు రాకేష్, మొండితోక విజయ్, మార్కపుడి రామారావు, మామిడి రాంబాబు, ఇసుకపల్లి చంటి, నకిరికంటి సురేష్, అబ్రహం, కొల్లూరి దినేష్, కొక్కిలిగడ్డ నవీన్, వినోద్ కుమార్, శీలం శర్మ, గణేష్, శరత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి 15 వేల కోట్లు కేటాయించడంపై దళిత జేఏసీ హర్షం..



**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలు కేటాయించడంపై అమరావతి దళిత జేఏ సీ నేత చిలక బసవయ్య హర్షం వెలిబుచ్చారు బుధవారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం ఉద్దండ్రాయిని పాలెం గ్రామంలో శంకుస్థాపన ప్రదేశానికి చేరుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కేంద్ర బడ్జెట్లో 15వేల కోట్ల రూపాయలు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు . అమరావతిలో చీకట్లో తొలగిపోయాయని అంతా వెలుగులు విరజుమ్ముతాయని అన్నారు. గత పాలక ప్రభుత్వం అమరావతి పై విషం చిమ్మిందని ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి బాటలో పయనించే విధంగా నిధులు కేటాయించడంపై అమరావతి రైతు జేఏసీ నేతలు మహిళలు పెద్ద ఎత్తు న సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పోరాటాలు చేసిన మహిళలకు మంచి రోజులు వచ్చాయని తెలిపారు భవిష్యత్తులో అమరావతిలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నిర్మాణాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నాయకులు జూజాల చలపతిరావు దళిత బహుజన జెఏసి కన్వీనర్ చిలకా బసవయ్య మేరిగా మరియదాసు షేక్ ఖాసింబుడే తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అంటే అభివృద్ధి.. జగన్ అంటే అరాచకం..

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించి పూర్తయ్యేలా హామీ ఇవ్వడం, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ నోడ్లకు ప్రత్యేక సహాయం, తూర్పు రాష్ట్రమైన ఏపీకి పూర్వోదయ పథకం కేంద్రం ప్రత్యేక ప్రాజెక్టు అందించడం కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ పై ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని ఎమ్మెల్యే నసీర్ గారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యమని ఇందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం పట్ల ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అమరాజీవులు పొట్టి శ్రీరాములు గారికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. తదుపరి విద్యార్థులకు మిట్టయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ గారు, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిరాల మేని,బిజెపి నాయకులు వనమా నరేంద్ర, డాక్టర్ శనక్కాయలు ఉమాశంకర్, జనసేన నాయకులు ఆనంద్ సాగర్, కార్పొరేటర్లు యల్లవుల అశోక్ పోతురాజు సమత, మోహిద్దిన్ చిష్టి, వేముల శ్రీను, గొల్ల ప్రభాకర్ మహంకాళి నరసింహారావు, వాణి,బలరాం, కొనకాల సత్యం, రహం తునిస్సా మొవ్వ శైలజ, వజ్జా లక్ష్మీ, హసీనా వివిధ అనుబంధ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు, వార్డు ప్రెసిడెంట్లు, తెలుగుదేశం పార్టీ,జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## ఆర్.వి.ఆర్ అండ్ జె.సి.లో "జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు"




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రపంచ దేశాల్లో భారత్ ను శక్తివంత దేశంగా నిలపడమే లక్ష్యంగా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని షార్ శ్రీహరికోట, సైంటిస్ట్ & డైరెక్టర్ - ఏ.రాజరాజన్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల లో భారత ప్రభుత్వం: ఇస్రో, శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ - షార్ నేతృత్వంతో ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో నిర్వహిస్తున్న తొలి "జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న "స్పేస్ ఎగ్జిబిషన్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో రాజరాజన్ మాట్లాడుతూ... చంద్రయాన్ -3 సంక్లిష్టమైన ఓ ప్రయోగాన్ని భారత్ సుసాధ్యం చేసి చూపించిందని, ఇది భవిష్యత్తులో చేసే ప్రయోగాలకు స్ఫూర్తి దాయకమని, గగన్ యాన్, చంద్రయాన్ - 4 అంతరిక్ష ప్రయోగ విజయమే తమ ముందున్న లక్ష్యమని అన్నారు. అంతరిక్ష పరిశోధనా ప్రయోగాల్లో ప్రపంచ దేశాల్లో భారత్ 4 వ స్థానం లో నిలవడం గర్వకారణమని, 2030 సంవత్సరానికి భారతీయ అంతరిక్ష కేంద్రం నిర్మాణ దిశగా ఇస్రో అడుగులు ముందుకు వేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో నూతన శాటిలైట్స్ తయారు చేసే స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో విజయవంతంగా సురక్షితంగా చంద్రుడి పై కాలుమోపే దిశగా పరిశోధనల ద్వారా ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విశిష్ట అతిథి షార్ డిప్యూటీ డైరెక్టర్ టి.ఎస్.రఘురాం మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని, స్పేస్ టెక్నాలజీని వృద్ధి చేసుకుంటూ విశ్వం లోని ఖనిజ సంపదను వెతికి తీసే పరిశోధనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల ప్రయోగాత్మక పరిశోధనలకు అనువుగా అన్ని వసతి సౌకర్యాలు ఉన్నాయని, తొలి "జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు" కళాశాలలో జరుపుకోవడం గొప్ప అవకాశమని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాలలోని ఐ ఓ టి విభాగ విద్యార్థులు నూతనం గా తయారుచేసిన ఈ ఏస్పి 32 కెమెరా బేస్డ్ రోవర్, హోమ్ ఆటోమేషన్ ఉసింగ్ ఈ ఎస్. పి 8266 మైక్రో కంట్రోలర్, జి.పి. ఎస్ ట్రాకర్ విత్ యెవోయిస్ ఫీచర్ ఉసింగ్ ఆర్డినో బేస్డ్ స్టాటిక్ మోడల్ అండ్ నేమ్ డిస్ప్లే, స్మార్ట్ కార్ పర్కింగ్ ఉసింగ్ , క్లౌడ్ అప్లికేషన్, %ఆూ% బేస్డ్ డ్రోన్, పర్సనల్ అసిస్టెంట్ విత్ విసువల్ ఎఫెక్ట్స్ ఆర్డినో వంటి వివిధ రకాల ప్రొటోటైప్ మోడల్స్ ను ఏ.రాజరాజన్, ఎస్.రఘురాం పరిశీలించి వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకొని వాటిని రూపొందించిన విద్యార్థులను వారు అభినందించారు. స్పేస్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న 4,200 వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు భారత దేశం ద్వారా విజయవంత గా జరిపిన అంతరిక్ష ప్రయోగాల రాకెట్ నమూనాలను, ల్యాండ్ ప్యాడ్ల ను పరిశీలించి వాటి పనితీరును తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమ లో అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని, కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా:కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, యెన్ ఎస్ డి గుంటూరు సబ్ కమిటీ చైర్మన్ డా: టి వి రమణారెడ్డి, ఎగ్జిబిషన్ కన్వీనర్ డా: జి. రామ్మోహన్ రావు , షార్ శాస్త్రవేత్తలు, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం




**తెనాలి టౌన్, మేజర్న్యూస్ :** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కారుమూరి హెలెన్ నిర్మల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ అంగలకుదురు గాయత్రీ దేవి విచ్చేసి. పలువురు ఏఎన్ఎం సిబ్బందికి డెంగ్యూ డయేరియా వంటి సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ఆయా ప్రాంతాలను పరిశీలించి కలి స్థలాల్లో నీటినిలు లేకుండా చూడాలని యాంటీ లార్వాను గ్రుడ్డు దశలోనే నిర్వీర్యం చేయాలని సూచించారు ఈ సందర్భంగా గాయత్రీ దేవి మాట్లాడుతూ కలుషిత నీటి ద్వారా డెంగ్యూ మలేరియా ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం పట్టణంలోని పలు హొటల్స్ పరిశీలించి పరిసరాల పరిశుభ్రతపై సూచనలు చేశారు దానితోపాటు స్టాఫ్ డయేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి అందె బాలచంద్రమౌళి హెల్త్ విజిటర్ ప్రసన్న పుష్పలత శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు శానిటరీ సెక్రటరీలు మున్సిపల్ సిబ్బంది కార్తీక్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పలువురు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ జంగా




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** నవ యుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్,కవి కోకిల, కళ ప్రపూర్ణ కవిత విశారద,కవి దిగ్గజం గుర్రం జాషువా వర్ధంతి సందృంగా పల్నాడు బలహీనంగా వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాచేపల్లి పట్టణంలో స్టేషన్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన జాషువా విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించిన పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి.

## పలు సంఘాల ఆధ్వర్యంలో గుర్రం జాషువా వర్ధంతి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి గుర్రం జాషువా అని పలువురు ప్రజాసంఘాల నాయకులు, కొనియాడారు. మహాకవి గుర్రం జాషువా వర్ధంతిని చిలకలూరిపేటలో పలు ప్రజా సంఘాల ద్వారా బుధవారం నిర్వహించారు. కవికోకిల, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని పలు ప్రాంతాలలో ఘనంగా జరిగింది. సి.ఆర్. క్లబ్ ఆవరణలో క్లబ్ సభ్యులు గోరంట్ల నారాయణ ఆధ్వర్యంలో, జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ప్రతినిధి టి.ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో, శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమాలలో సాహితీ వేత్తలు డా.పివి సుబ్బారావు, డా.చుక్కా విన్సెంట్ పాల్, దార్ల బుజ్జిబాబు, రిటైర్డ్ డిఇఓ కనుమూరి జాషువా, హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాజబాబు, అడపా రవి తదితరులున్నారు.

## ఈపూరు తహసీల్దార్ బదిలీ

**ఈపూరు మేజర్ న్యూస్:** మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ బుధవారం బదిలీ అయ్యారు.ఈయన స్థానంలో ఈపూర్ మండలంలో డిప్యూటీ తాసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆర్ వెంకటేశ్వర్లు నాయక్ ను ఇన్చార్జి తహసిల్దార్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈపూర్ లో తహసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్న దిలీప్ కుమార్ ను ప్రకాశం జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## తెలగ, బలిజ,కాపు ఉద్యోగ జేఏసీ మరియు పెన్షనర్ల ఆత్మీయ సమావేశం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలగ, బలిజ, కాపులను ఐక్యపరస్తు ఆంధ్రప్రదేశ్ కాపు ఉద్యోగ జేఏసీ & పెన్షనర్ల జేఏసీ దాసరి రాము ఆధ్వర్యంలో గుంటూరు విజ్ఞాన మందిరములో ఐక్యవేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రిటైర్డ్ అయిన కాపు ప్రభుత్వ ఉద్యోగస్తులకు, కాపు ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్లో కాపు సామాజిక వర్గం చాలా బలమైనది అని గడిచిన 2024 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో కాపులంత ఐక్యమై 95% ఓట్ షేరుతో కూటమిని బలపరచి ప్రభుత్వ ఏర్పాటుకు కారకులయ్యారని పాల్గొన్న ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజిక వర్గ అధ్యక్షులు, శ్రీ కృష్ణదేవరాయ జెఏసి ,పెన్షనర్ల జెఏసి,కాపు ఉద్యోగ,జెఏసి మరియు ఎన్.వి.ఎస్ హోటల్ అధినేత కమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, కాపు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆన్ లైన్ టికెట్ రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం ఆన్ లైన్ టికెట్ రిజర్వేషన్ కౌంటర్ ను ప్రారంభించారు. కౌంటర్ ను డిపో మేనేజర్ మంత్రు నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ కౌంటర్ ను కరోనా సమయంలో నిలుపుదల చేయడం జరిగిందని, నేడు తిరిగి కౌంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు రిజర్వేషన్ కౌంటర్ పనిచేస్తుందన్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం తో పాటు రాష్ట్ర నలుమూలలకు ఇక్కడ నుంచి ఆర్టీసీ బస్సులు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. ఆర్టీసీ బస్సు రిజర్వేషన్ కోసం మంగళగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు విజయవాడ, గుంటూరు వెళ్ళనవసరం లేదని, ఇకనుంచి స్థానిక బస్ స్టేషన్ లోనే రిజర్వేషన్ చేయించుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డీజీ నాయక్, ఆర్టీసీ సిబ్బంది, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలనాటి సామాజిక కుల వివక్షకు తన కవిత్వంతో చికిత్స



తెనాలి టౌన్, మేజర్న్యూస్ : అలనాటి. సమాజంలోని సామాజిక అసమానతలను కుల వ్యవస్థ లాంటి రుగ్మతలను జాషువా తన కలంతో చికిత్స అందించాలని గుర్రం జాషువా కవితల పై. అధ్యయనం చేసిన న్యూటన్ అన్నారు. కవి కోకిల గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా తెనాలి కొత్తపేటలోని పెన్షనర్ అసోసియేషన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూటన్ మాట్లాడుతూ జాషువా తన రచనలైన శిరదోసి ముంతాజ్ మహల్ ల్ల యందు తన సహజ భావ కవిత్వ. రీతి నుండి పక్కకు జరిగి సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశారన్నారు. గుర్రం జాషువా నిమ్మణ కులంలో జన్మించినందున అనేక అవమానాలు ఎదుర్కొన్నారని అయితే వాటిని తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఆలనాటి మూఢనమ్మకాల పై తిరగ బడ్డారని అన్నారు. ఇంకా ఈ సభలో పెన్షనర్ల సంఘం సెక్రటరీ సూర్యప్రకాశ్ రావు మాట్లాడుతూ. మనిషిని ఔన్నత్యం వైపునకు నడిపించి సమాజంలోని అసమాన తలను తొలగించి సమాజం దేదీప్యవంతంగానూ. సుఖశాంతులతో శ్రామిక పీడిత జనార్ధరణ కోసం తన కవిత్వ రూపంలో తపించాడన్నారు. ఈ కులమత అసమానతలకు వ్యతిరేకంగా మనం పోరాటం జరిపితేనే జాషువాకు నిజమైన నివాళులర్పిం చగలుగుతామని అన్నారు. ముందుగా జాషువా చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎం. రామకృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు సాగర్ కోశాధికారి హృదయ రాజు ,హరి ప్రసాదరావు, రవి లక్ష్మణరావు తదితరులు ప్రసంగించారు.

## ఆంధ్రప్రదేశ్‌కి ఆసరా కల్పించిన బడ్జెట్ : ఈదర పూర్ణచంద్



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి ప్రయోజనం కలిగించే విధంగా 15 వేల కోట్లు కేటాయించడం పోల వరం పూర్తిచేసే బాధ్యత తీసుకోవడం అలాగే విశాఖ, చెన్నై కోస్టల్ కారిడార్ అభివృద్ధికి నిధులు కేటాయించడం పరిశ్రమల అభివృద్ధికి జయంతించడం రైల్వేకి నిధులు కేటాయించడం అలాంటి అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చే దిశగా పయనించడం చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకపూర్ణచంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే ప్రజాసేవ లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర మంత్రివర్యులు పెమసాని చంద్రశేఖర్ రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ ,నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ లు. జిల్లాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు, ప్రజల యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు వారికి తన కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు.

## చంద్రబాబు కృషితోనే బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక నిధులు..



**మాచర్ల, మేజర్ న్యూస్ :** బడ్జెట్ కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ కు ప్రాధాన్యత కల్పించి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా సీఎం చంద్రబాబు చేసిన కృషి ఎనలేనిదని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తెదేపా నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, ప్రగతికి దిక్సూచిగా ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసమే చంద్రబాబు ఎన్డీఏ కూటమితో జతకట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతుల కల్పనకు నిధుల కేటాయింపు,నాటి విభజన చట్టానికి లోబడిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన హామీ నెరవేరుస్తామంటూ కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించటం సంతోషకరమన్నారు.నిస్వార్ధ రాజకీయాలకు చంద్రబాబు పాలనే నిదర్శనమని,ఈ విధంగా ఏపీకి నిధులు తెప్పించటం కేవలం విజన్ ఉన్న నాయకుడుగా సీఎం చంద్రబాబు కే సాధ్యమైందన్నారు.

## జాషువా కళానికేతన్ ఏర్పాటు కు కృషి : మాజీ ఎమ్మెల్యే మక్కెన



**వినుకొండ, మేజర్ న్యూస్:** పద్మభూషన్ గుర్రం జాషువా వర్ధంతి వేడుకలు బుధవారం వినుకొండలో ఘనంగా జరిగాయి.స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం వద్ద గల గుర్రం జాషువా కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు మక్కెన మల్లికార్జునరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా పుట్టిన గడ్డపై మనం పుట్టడమే మనం చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు.అస్పృశ్యతను కవిత్వం ద్వారా పారద్రోలిన మహాకవి గుర్రం జాషువా అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సారధ్యంలో జాషువా పేరు మీద ఒక కళానికేతన్ ను ఆడిటోరియంలో నిర్మించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాలుబోలు రామకోటేశ్వరరావు, పొట్లూరి సైదారావు,సిద్దయ్య,టిడిపి నాయకులు పల్ల మీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, గర్నెపూడి ఈశ్వరయ్య, పూండ్ల నరసింహారావు, గంధం కోటేశ్వరరావు, నాగరాజు, సౌదాగర్ జానీ భాష, రాంబాబు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణం కారకులను కఠినంగా శిక్షించాలి : జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై పూర్తిస్థాయిలో నిగ్గు తేల్చాలని, నిందితుల నుంచి దోచిన సొమ్మంతా రికవరీ చేయాలని శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. వేలాదిమంది ప్రాణాలు తీసి,లక్షలమంది ప్రజల ఆరోగ్యాలు గుల్ల చేసి, కుటుంబాల్ని రోడ్డున పడేసిన జే-బ్రాండ్ మద్యం కుంభకోణంపై లోతైన విచారణ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన విజ్ఞప్తి చేశారు.అధికారం చేతుల్లో ఉంది కదా అని నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన దుర్మార్గులు ఎవర్నీ వదిలపెట్టకూ దదన్నారు. అయిదేళ్ల పాటు ఎలాంటి హద్దుఅదుపు లేకుండా వేలకోట్ల రూపాయల విలువైన అనధికారిక మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ జరిపితేనే ప్రజలకు అన్ని విషయాలు తెలిసే అవకాశం వుంటుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తన ప్రసంగం మొదలు పెట్టిన జీవీ శ్వేత పత్రాల విడుదల వల్ల గత ప్రభుత్వంలో జరిగిన లోటుపాట్లు, అవకతవకలపై రాష్ట్ర ప్రజలకు చాలా స్పష్టమైన అవగాహన వచ్చిందన్నారు. మరీ ముఖ్యంగా జే-బ్రాండ్ నాసిరకం మద్యం వల్ల 35 సంవత్సరాల వయసున్న యువకుడు చనిపోవడం తాను ప్రత్యక్షంగా చూశానని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపి వాటన్నింటినీ కూడా రికవరీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## రాష్టానికి నిధులు సాధించిన బాబు ప్రభుత్వం : కత్తెర సురేష్ కుమార్



గుంటూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు నిధులు తీసుకురావడంలో సఫలీకృతమైందని అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా నిధులు విడుదల చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లకు కృతజ్ఞతలు తెలిపారు పాలన చేపట్టిన కొన్ని నాళ్ళలోనే రాష్ట్ర ప్రయోజనాల కోసం దేశంలోనే అందరికంటే ఎక్కువ శాతం నిధులు సాధించారని పేర్కొన్నారు పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామని కేంద్రం ప్రకటించడం శుభ పరిణామం అన్నారు రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న మన ఆంధ్రప్రదేశ్కు తల లాంటి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లను సీఎం చంద్రబాబు నాయుడు సాధించటం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ కేంద్రం నుండి తెచ్చిన నిధులు తన ఇష్టానుసారంగా ఖర్చు చేశారని రాజధాని గురించి కానీ పోలవరం గురించి గానీ పట్టించుకోలేదని విమర్శించారు అభివృద్ధి జగన్కు పట్టలేదు అన్నారు అయితే నేటి ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి పై కూడా దృష్టి సారించిందని తెలిపారు రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ బాటలో పయనిస్తుందని కత్తెర సురేష్ కుమార్ అన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

### అందజేసిన టిడిపి నేత జంగాల వెంకటేష్



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉండవల్లి మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని 170 మంది విద్యార్థినీ విద్యార్థులకు మారుతి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నోట్ పుస్తకాలు జామెంట్రీ కిట్స్ ,స్లేట్స్ , పెన్నులు, పెన్సిల్లు,ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జంగాల వెంకటేష్ మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థులకు నోట్ పుస్తకాలు జామెంట్రీ కిట్స్ అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నోట్ పుస్తకాలు కిట్స్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈ ఓ శాంతకుమారి, ఎంఈఓ నాగేశ్వరరావు,లింగం శెట్టి కిషోర్ కుమార్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు రాజా రమేష్,దొప్పల పూడి జ్యోతి బస్,గాదె వినయ్, వంగా నరేంద్ర, సనక బుచ్చి బాబు, కూనపరెడ్డి రమేష్,భార్గవ్, కోటి,సిగిరి శెట్టి శివుడు, సిగిరి శెట్టి లీలా కృష్ణా, బొబ్బా రామారావు, హరీష్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లుకు శుభాభినందనలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం డైరెక్టర్ గా ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వికాస సెక్రెటరీ కావూరి శ్రీనివాసరావు, టిడిపి పార్టీ అనుబంధ సంఘాల కన్వీనర్ డాక్టర్ మండూరి వెంకటరమణ, వర్సిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కొలికపూడి కోటేశ్వరరావు, వికాస మాజీ ట్రెజరర్ కొలికపూడి యేసయ్య తదితరులు మర్యాదపూర్వం కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. దూరవిద్య కేంద్రం పురోభివృధిలో తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు వెల్లడించారు. ఆర్ట్స్, కామర్స్ కోర్సులతోపాటు సైన్స్, వృత్తి విద్య కోర్సులు దూర విద్య కేంద్రం ద్వారా అందుబాటులోకి తీసుకురావడానికి ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్లు సి సి డి ఈ ఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు ఉద్యోగ సంఘ నాయకులకు సూచించారు. వర్సిటీలోని అన్ని విభాగాలకు చెందిన బోధన, బోధ నేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు.

## 75 త్యాళ్లూరు గ్రామంలో బంద్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి పై దాడిని ఖండిస్తూ బుధవారం పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో బంద్ కు పిలుపునిచ్చారు. బంద్ కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్తున్న పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ని మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. నంబూరు శంకరరావు ని 14 మైల్ అడ్డరోడ్డులో పోలీసులు అడ్డగించి ఆపివేశారు. పోలీస్ జులూమ్ నశించాలి ... అంటూ వైసీపీ పార్టీ శ్రేణులు నినాదాలు చేసుకుంటూ పోలీసులు తీరును తప్పుపట్టారు. తాళ్లూరు గ్రామానికి వెళ్లకుండా పోలీసులు మాజీ ఎమ్మెల్యే వాహనాలను ఆపివేయటం తెదేపా అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ నాటక ప్రదర్శన



**వినుకొండ మేజర్ న్యూస్:** జిల్లా ప్రజానాట్యమండలి కమిటీ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే నవభారత నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆయన జీవిత చరిత్ర ను వివరిస్తూ నాటక ప్రదర్శనను నిర్వహించినట్లు ప్రజానాట్య మండలి వినుకొండ కమిటీ సిఐటియు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అంబేద్కర్ వాదులు,అభిమానులు నాటక ప్రదర్శనకు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోవాలని సూచిస్తున్నాయని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగ రచనలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం మైనార్టీలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కే హనుమంత్ రెడ్డి,బొంకూరు వెంకటేశ్వర్లు,తిరుమల లక్ష్మి, రంజాన్ బి ఆంజనేయులు, వెంకటప్పయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి వేడుకలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** గుర్రం జాషువా వర్ధంతి వేడుకలను బుధవారము పట్టణములోని బాప్టిస్ట్ చర్చి వద్ద గల జాషువ విగ్రహం వద్ద అభిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ,ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో చందోలు నాగవాణి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతు గుర్రం జాషువా వినుకొండ ప్రాంతానికి చెందిన వారు కావటం మన అందరికి గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులు మాచర్ల బుజ్జి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాకాని అప్పారావు, కౌన్సిలర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ...**

వినుకొండ సిపిఐ ఆఫీస్ శివయ్య భవనంలో కవి కోకిల గుర్రం జాషువా వర్ధంతిని బుధవారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముందుగా నాయకులు జాషువా చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉలవలపూడి రాము,పిన్నబోయిన వెంకటేశ్వర్లు, పొట్లూరి వెంకటేశ్వర్లు,కొప్పరపు మల్లికార్జున, సుబేదార్, యూనుస్, మీరావాలి, దర్యావలి, చింతపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో ప్రతిజీవి అద్భుతం - ప్రతి పుట్టుక అద్వితీయం..

### మేజర్ న్యూస్‌తో ప్రముఖ డాక్టర్ విజ్ఞత నూతలపాటి





**గుంటూరు వైద్యం, మేజర్ న్యూస్**

ఈ సృష్టిలో కృత్రిమ గర్భధారణకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. సంతానం లేదని కుమిలిపోతున్న దంపతులకు ఆర్టిఫిషియల్ ఫెర్టిలిటీ ఎంత దోహద పడుతోంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న పురోగతిని అందిపుచ్చుకొని అనేకమంది మహిళా డాక్టర్లు ఈ విధానంపై సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. ఫలితాలను ఖర్చుతో నిమిత్తం లేకుండా సృష్టిలో అమ్మ అనే పదానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ఈ విధానం ద్వారా సంతానం లేని ఎంతోమంది దంపతులు బిడ్డలను కని అమ్మ అనే కమ్మని మాధుర్యాన్ని చవిచూడటం నేడు మనం చూస్తున్నాము .

**ఐ వి ఎఫ్ అంటే ఏమిటి..?**

ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్‌లో, పరిపక్వ గుడ్లు అండాశయాల నుండి తీసుకోబడతాయి. వీటిని ప్రయోగశాలలో స్పెర్మ్‌తో ఫలదీకరణం చేస్తారు. , ఈ ఫలదీకరణంలో పిండాలు ఏర్పడతాయి.. అప్పుడు, పిండం అభివృద్ధి చెందే గర్భాశయంలోకి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పిండాలను ఉంచడానికి ఒక ప్రక్రియ నిర్వహిస్తారు. ఈ ప్రక్రియను ఐ వి అంటారు. ఈ చక్రం విజయవంతంగా పూర్తి కావడానికి దాదాపు 10-14 రోజులు పట్టవచ్చు. వ్యక్తిగత పరిస్థితులు, కేసుల ఆధారంగా, ఈ ప్రక్రియలు గర్భం, గర్భాశయ సమస్యల అవకాశాలను మెరుగుపరచడానికి అనేక ఉప-విధానాలుగా విభజించబడ్డాయి. ఇందుకోసం ఒక్కోసారి ఎక్కువ సమయం పట్టవచ్చు. మానవాళికి అందుబాటులో ఉన్న అద్భుత చికిత్సలలో ఒకటిగా ఐ వి ఎఫ్గా చెప్పవచ్చు. ఇది సంతానోత్పత్తి చికిత్స యొక్క ఏకైక రకం,గా వైద్య భావిస్తున్నారు. ఇది గుడ్లు లేదా పిండాలు, స్పెర్మ్‌లను నేరుగా మార్చే సహాయక పునరుత్పత్తి సాంకేతికత యొక్క ఒక రూపం. జంట గుడ్లు , స్పెర్మ్ ఉపయోగించి ఐ వి ఎఫ్ చేయవచ్చు. ఇది తెలిసిన లేదా తెలియని మూలం నుండి గుడ్లు, స్పెర్మ్ లేదా పిండాలను ఉపయోగించడం కలిగి ఉండవచ్చు. కొన్ని సందర్భాల్లో, గర్భధారణ క్యారియర్-పిండాన్ని గర్భాశయంలోకి బదిలీ చేసే వ్యక్తి-ఉపయోగించబడవచ్చు. సమస్యలు, అవకాశాలను పరిగణనలోకి తీసుకొని దంపతులతో సరైన చర్చ తర్వాత నిర్ణయించబడుతుంది. ప్రక్రియను ప్రారంభించడానికి ముందు అనుమతులు తీసుకోబడతాయి.

**ఐవిఎఫ్ ఎపుడు అవసరమంటే**

అయితే సంతానం కలగని వారందరికీ ఐవీఎఫ్ అవసరం లేదు. వైద్యులను సంప్రదిస్తే వారు అసలు సమస్య ఎక్కడ ఉందనేది ముందుగా గుర్తిస్తారు. ఆ మేరకు సహజసిద్ధంగానే గర్భం ధరించేలా తగిన చికిత్స, ఔషధాలు అందిస్తారు. ఎవరికైతే సహజ సిద్ధంగా గర్భధారణ కలగడానికి అవకాశం లేకుండా ఉంటుందో వారికి మాత్రమే చివరి ప్రత్యామ్నాయంగా ఐవిఎఫ్ అవసరం అవుతుంది. ముఖ్యంగా ఆడవారిలో ఫెలోపియన్ నాళాలు మూసుకుపోయినపుడు, అండ కణాలు తక్కువగా ఉన్నప్పుడు అలాగే మగవారిలో స్పెర్మ్ నాణ్యత తక్కువగా ఉన్నప్పుడు ఇది అవసరం అవుతుంది. 35 ఏళ్లు పైబడిన ఆడవారు గర్భం ధరించటంలో ఇబ్బందులు ఎదుర్కొంటునపుడు లేదా మగవారిలో వీర్య కణాల సంఖ్య అత్యల్పంగా ఉంటుందో వారికి మాత్రమే ఐవిఎఫ్ అవసరం అవుతుందని సూచిస్తున్నారు.

**సక్సెస్ రేట్ ఎవరిలో ఎక్కువంటే ..**

ఎటువంటి లోపాలూ లేని భార్యాభర్తలు సహజంగా పిల్లల కోసం ప్రయత్నిస్తే నెలకు 15 % విజయవంతం అయ్యే అవకాశం ఉంది. ఇంట్రా యుటెరైన్ ఇన్‌సెమినేషన్ ద్వారా అయితే 15 నుంచి 18 % వరకు సక్సెస్ రేట్ ఉంది. ఐవీఎఫ్ పద్ధతిలో ఈ సక్సెస్ రేట్ ఎక్కువ మందిలో 30 నుంచి 50 %. 35 లేదా అంతకంటే తక్కువ వయసున్న మహిళల్లో ఐవీఎఫ్ సక్సెస్ రేట్ 40 %. అదే.. 38 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు వారిలో సక్సెస్ రేట్ 23 % మాత్రమే 35 ఏళ్ల వయసులోపు మహిళల్లో ఐవీఎఫ్ సక్సెస్ రేటు మిగతా వారి కంటే మెరుగ్గా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.



# వైసీపీ ఏపీ రాజధాని లేని రాష్ట్రంగా చేసింది

- రాజధాని అమరావతి కి కేంద్రం రూ . 15 వేల కోట్లు
- పోలవరం నిర్మాణ బాధ్యతను కేంద్రం తీసుకుంది.
- కష్టపడ్డ కార్యకర్తకు న్యాయం చేస్తా.
- గురజాల ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం, మేజర్ న్యూస్ :** వైసిపి ఏపీని రాజధాని రాష్ట్రంగా చేసిందని , ఆంధ్రప్రదేశ్ అమరావతికి రూపం 15 వేల కోట్లు కేంద్రం బడ్జెట్లో ప్రకటించిందని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన మాచవరం గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్యకణం నందు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రం అభివృద్ధి చెందకుండా చేశారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు 2014 నుండి 2019 వరకు చేసిన అభివృద్ధి తప్ప జగన్ ప్రభుత్వం లో రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి చెందలేదు అన్నారు. అక్రమ మైనింగ్ ,పరిశ్రమలు లేకుండా గంజాయి, పేకాట క్లబ్బులు, ఇసుక దోపిడీ తప్ప రాష్ట్రం గురించి పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల సీఎంగా, 15 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ఎంతో అనుభవంతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు. వైసీపీకి 150 ఒక సీట్లు ఉన్నాయని రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించారని, వైసిపి ప్రభుత్వం ఓడిపోవడంతో ప్రజల సంతోషిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వందల మంది టీడీపీ వాళ్లు చనిపోయారని, ఆస్తుల ధ్వంసం, గురజాల నియోజకవర్గం లోని 11 మందిని చంపారని, మైనింగ్ కుంట్లో పడి ఎనిమిది మంది చిన్నారులు చనిపోవడం జరిగిందని, ఆయన అన్నారు. వైసీపీకి 11 సీట్లు వస్తే, ఎలా ప్రతిపక్ష హెూదా ఉంటుందని ఆయన అన్నారు. అసెంబ్లీ సీట్లో 10 శాతం సీట్లు వస్తేనే ప్రతి పక్షవాద ఉంటుందని, గతంలో 1994లో కాంగ్రెస్ కి మొత్తం సీట్లు 294 ఉంటే 26 సీట్లు కాంగ్రెస్కు వస్తే ప్రతిపక్షాలు లేదు అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జరిగిన అరాచకం గురించి శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారన్నారు. మాజీ సీఎం జగన్ రాష్ట్రపతి పాలన కావాలని ఢిల్లీలో ధర్నా, వినుకొండలో రౌడీ షీటర్ చనిపోతే ధర్నా చేస్తున్నాడు కానీ, సొంత బాబాయిని చంపితే ఎందుకు ధర్నా చేయలేదని ఆయన అన్నారు. తమ చెల్లెల్లు షర్మిల, సునీత బాబా హత్య గురించి మాట్లాడిన సునీతకి న్యాయం జరగాలని ధర్నా చేయలేకపోయారన్నారు. మహాకూటమి గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో గురజాల నియోజకవర్గం కు ఎలాంటి నిధులు తేలేదని , టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గర నుండి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల టిడిపి సీనియర్ నాయకులు సర్వేశ్వరరావు, టిడిపి మాజీ కన్వీనర్లు కొల్లి కృష్ణమూర్తి, ఎడ్లపల్లి రామారావు , యారసి వెంకట్రావు, మాలపాటి మల్లయ్య, సి హెచ్ నరసింహారావు, క్లస్టర్ ఇంచార్జ్ రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్లా, షేక్ అబ్దుల్లా, ఎంపీటీసీలు షేక్ చిన్న సైదా, సి. హెచ్ లక్ష్మయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, షేక్ బాబు అలీ షేక్ అల్లావుద్దీన్ బడుగులు శ్రీను, కుర్ర కోటయ్య, ఎల్ వెంకటేశ్వర్లు పుసులూరు రామయ్య, వెలిశెట్టి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# "టిఎన్ఎస్ఎఫ్" ఉద్యమ కెరటం ఘట్టమనేని..!






**గుంటూరు, మేజర్ న్యూస్ :** అతనో 29 ఏళ్ళ యువకుడు.. విద్యార్థుల సంక్షేమం, విద్యారంగ సమస్యలపై పోరాడే తత్త్వం అతనిది.. అంతకు మించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే విపరీతమైన ఇష్టం.. మంత్రి లోకేష్ కు విధేయుడు.. ఒక విధంగా చెప్పాలంటే తెలుగుదేశం పార్టీకి కరుడుకట్టిన అభిమాని.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో అతనో యోధుడు.. తన దృష్టికి వచ్చిన ఎలాంటి సమస్యనైనా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఘనాపాటి.. విద్యార్థుల సమస్యలతో పాటు రాజధాని రైతుల ధర్నాలలో తనదైన మార్క్.. ఉద్యమమే ఊపిరిగా అనేక పోరాటాలు.. వైసీపీ హయాంలో కేసులు పెట్టినా వెనక్కి తగ్గని నైజం అతనిది.. వచ్చిన జీతంలో కొంత ఇంటికి.. మరికొంత టిఎన్ఎస్ఎఫ్ కి.. అందుకే అంటారు టిఎన్ఎస్ఎఫ్ ఉద్యమ కెరటం ఘట్టమనేనని వెంకట గణేష్ అని.

ఘట్టమనేని వెంకట గణేష్.. పల్నాడు జిల్లాలోని పెదకూరపాడునియోజకవర్గం పెదకూరపాడు మండలంలోని అబ్బరాజు పాలెం గ్రామం కమ్మ సామజిక వర్గానికి చెందిన భాస్కర రావు రమాదేవి దంపతుల మొదటి కుమారుడు ఘట్టమనేని వెంకట గణేష్. 1996 లో జన్మించాడు. మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కాబట్టి చిన్నప్పటి నుండి కష్టపడి చదివి డిగ్రీ వరకు విద్యను అభ్యసించాడు. ప్రస్తుతం ఒక కాలేజ్ కి మీడియా

- **పోరాటంలో యోధుడు.. ఉద్యమమే అతని ఊపిరి**
- **పదకొండేళ్లుగా టిడిపి అభివృద్ధికి నిరంతర కృషి**
- **వచ్చిన జీతంలోనే పార్టీ కోసం పలు కార్యక్రమాలు**
- **కరోనా సమయంలో సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు ?**
- **వైసీపీ హయాంలో కేసులు పెట్టినా తలొగ్గని నైజం**
- **ఘట్టమనేని సేవలను పార్టీ గుర్తించాలని పలువురి డిమాండ్**

కో-ఆర్డినేటర్ గా పని చేస్తున్నాడు గణేష్. ఈ క్రమంలో చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా నారా లోకేష్ అడుగుజాడల్లో నడవడమే లక్ష్యంగా టిడిపి సభ్యత్వం తీసుకుని రాజకీయాల్లో రంగ ప్రవేశం చేశాడు. నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేశారు ఘట్టమనేని గణేష్. 2014 నుంచి 2019 వరకు ఉమ్మడి గుంటూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, 2021 నుండి నేటి వరకు టిఎన్ఎస్ఎఫ్ స్టేట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. డిగ్రీ చదివిన గణేష్ ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తూ వచ్చిన జీతంలో సగం ఇంటికి, సగం పార్టీ, విద్యార్థుల కోసం వెచ్చించే వాడని చెబుతున్నారు అతని స్నేహితులు. కరోనా సమయంలో సొంత డబ్బుతో మాస్కులు, నిత్యావసరాలు, మజ్జిగ ప్యాకెట్లు, మెడిసిన్స్, భోజనాలు వంటి ఏర్పాట్లు చేసి శభాష్ అని పించుకున్నారు గణేష్. విద్యార్థులకు ప్రమాదాలు జరిగినప్పుడు సొంత ఆర్థిక సహాయంతో పాటు పలువురి సహకారంతో అండగా నిలిచాడని పేర్కొన్నారు. గత పదకొండేళ్లుగా విద్యార్థులు, పార్టీకి అనేక కార్యక్రమాలు చేసి సక్సెస్ అయ్యారు ఘట్టమనేని. వైసీపీ ఐదేళ్ల పదవి కాలంలో గణేష్ పై పలు కేసులు పెట్టినా భయపడకుండా పార్టీ తలపెట్టిన కార్యక్రమాలను అంతా తానై ముందుండి నడిపించాడు గణేష్. 2019 లో తనతో పాటు తన తండ్రి, తమ్ముడు కూడా పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి శ్రమించి భాష్యం ప్రవీణ్ విజయంలో పాలు పంచుకున్నారు. సుమారు 11 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో గణేష్ అనేక అటుపోటులను ఎదుర్కొన్నారు. ఒక విధంగా చెప్పాలంటే తెలుగుదేశం పార్టీ నుండి గణేష్ కు లాభం కంటే నష్టమే అధికంగా జరిగిందనేది కుటుంబ సభ్యుల వాదన. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోని టీడీపి లో నామినేటెడ్ పదవులను పార్టీ కోసం కష్టబడిన కార్యకర్తలకు ముట్టజెప్పనున్నారు. ఈ నేపథ్యంలో ఘట్టమనేని వెంకట గణేష్ సేవలను గుర్తించాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, పలువురు విద్యార్థులు కోరుతున్నారు. అయితే గణేష్ మాత్రం పార్టీ ఆశయాలకు అనుగుణంగానే పని చేస్తానని, పదవి ఇచ్చినా ఇవ్వక పోయినా పార్టీ విధేయుడునే అని చెప్పకొస్తున్నారు. ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ఘట్టమనేనికి ఏ విధమైన ప్రోత్సాహం ఇచ్చి నిలబెడుతుందో, ఏ పదవి కట్టబెట్టి ఆదుకుంటుందో వేచి చూడాల్సిందే.




## ఈదా సాంబిరెడ్డిపై దాడి దుర్మార్గమైన చర్య : మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** వైసిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి పై గుర్తుతెలియని దుండగులు ఆ దాడిని రాజకీయ దాడి గా భావిస్తున్నాం అని ఇది అత్యంత హేయమైన చర్య అని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు తీవ్రంగా మండిపడ్డారు. 40 ఏళ్లు నుంచి నియోజకవర్గంలో ఎప్పుడు లేనిది ఇప్పుడు కాపు కాచి దాడి చేయటం కక్ష సాధింపు చర్యల్లో భాగమే అన్నారు. పెదకూరపాడులో కొత్త సంస్కృతి తీసుకు వస్తున్నారని ధ్వజమెత్తారు. దాడి ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడాలి సిన అవసరం ఉంది లేకుంటే మరెన్నో ఘటనలు ఇకముందు జరగే అవకాశం ఉందన్నారు. నిందితులను అరెస్టు చేయకుంటే కులాలు మతాల మధ్య వివాదం చెలరేగే అవకాశం ఉందన్నారు. దాడి ఘటనలో పోలీసులు అధికారులు నిష్పక్షపాతంగా స్పందించాలన్నారు. విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేయాలన్నారు. దాడి ఘటన పై పల్నాడు ఎస్పీకి పిర్యాదు చేస్తామని తెలిపారు. నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే నిరసన కార్యక్రమాలు నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే నిరసన కార్యక్రమాలను చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

## మహాకవి గుర్రం జాషువా : కన్నా నాగరాజు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విశ్వనరుడు గుర్రం జాషువా 53వ వర్ధంతిని సత్తెనపల్లి పట్టణంలోని కవికోకిల శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సదరు సంస్థ అధ్యక్షులు యిర్మీయా అధ్యక్షత వహించారు. గుంటూరు నగర మాజీ మేయర్ కన్న నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా స్టేషన్ రోడ్లో గల గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ నాగరాజు మాట్లాడుతూ గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా జన సామాన్యానికి చాలా దగ్గరగా చేరువైన మహాకవి అన్నారు. ఆనాడు తన తల్లి ద్వారా అస్పృశ్యత, అంటరానితనంలోని నీచత్వపు స్థితిని, సామాజిక, ఆర్థిక మానసిక, భౌతిక, తాత్విక, మానసిక రంగాలలో నిమ్న జాతులను అణగద్రొక్కే అగ్రజాతుల వారి కుతంత్రాలను తెలుసుకొని, స్వయంగా అనుభవించి, తన జీవితాంతం సాహిత్యం ద్వారా ఆ చీడ పీడనల విముక్తికై అవిశ్రాంత సాహితీ యుద్ధం చేసిన కవి ధీరుడు జాషువా అని కొనియాడారు. జాషువా తన జీవితకాలంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికిని అంతకు మించిన బిరుదులను, యిర్మీయా మాట్లాడుతూ జాషువా వర్ధంతి, జయంతి కార్యక్రమాలు చేస్తున్నామని మెట్లు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. అందుకు సహకరించాలని నాగరాజు గారిని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఏఎన్ఆర్ జక్కం, కార్యదర్శి జి. సురేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ జాన్ బాబు, కూచిపూడి కోటేశ్వరరావు, కృపారావు, గుర్రం అనిల్, చౌటా శ్రీనివాసరావు, తోట అంబిక, జయ కుమార్, ప్రేమ్ కుమార్, కోమటినేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మాతంగి సాంబశివరావు, కటకం రామకృష్ణ, స్టాన్లీ, ఎల్ రవి, స్కైలాబ్, బలిజేపల్లి సురేష్, పెద్దింటి నాగేశ్వరరావు, బంకా కిషోర్, కృపావరం, ఆనంద్, రమాదేవి, నిరంజన్, శ్యామ్, అనంత కుమార్, బండారు నాగరాజు, జానకిరామయ్య, పెద్దింటి వెంకటేశ్వర్లు, జానీబాష, యాక్టర్ చెన్నకేశవులు, చిలుక రమణయ్య, జాషువా అభిమానులు, తెలుగు భాషా ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య నివేదితను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం మాచవరం గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు టీడీపీ నాయకులు చిట్టిప్రోలు నరసింహారావు - ఉమాపార్వతి కుమార్తె నిత్యనివేదిత పుష్పాలంకరణ మహోత్సవానికి గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు విచ్చేసి, నిత్యనివేదితని ఆశీర్వదించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్లా, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, టిడిపి మాజీ మండల కన్వీనర్లు ఎడ్లపల్లి రామారావు, యరాసి వెంకట్రావు, మాలపాటి మల్లయ్య, ఆకు రాజు పల్లి ఎంపీటీసీ, షేక్ చిన సైదా, కొత్త గణేష్ పాడు ఎంపీటీసీ సిహెచ్ లక్ష్మయ్య, గురజాల నియోజకవర్గం మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, కొత్తపాలెం సర్పంచులు యామని రామారావు, గుదే రామారావు, పుసులూరి రామయ్య, మాచవరం ఆర్యవైశ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జగన్ రెడ్డి దొంగ డ్రామాలు అట్టర్ ఫ్లాప్: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** ప్రజల దృష్టిని మళ్లించడానికి దేశ రాజధాని దిల్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడిన డ్రామాలు, చేసిన దొంగ ధర్నా అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇన్నాళ్లు చేసిన చేసిన హత్యలు, దారుణాల రక్తపు మరకల్ని అంత త్వరగా తుడిచేసుకోవడం కూడా సాధ్యం కాదని ఈ పరిణామాలు అతడికి అర్థం అయ్యేలా చేశాయని, జగన్ రెడ్డి ఢిల్లీ ధర్నాను కనీసం పట్టించుకున్న వారు ఎవరు లేరని చురకలు వేశారు. అతడి అబద్ధాలను, తప్పుడు ప్రచారాలను రాష్ట్రంలో ప్రజలు నమ్మడం మానేశారు. ముఖం మీదే చీకొడుతున్నారు కాబట్టే జగన్ తన డ్రామాలను దిల్లీకి మార్చారని మండిపడ్డారు ప్రత్తిపాటి.

## మండలంలో తెల్ల పశువులకు టీకాలు



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో తెల్లని పశువులుకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు నిర్వహించడం జరిగింది. మొత్తం 2200 తెల్లని పశువులకు గాను 1600 పశువులకు టీకాలు వేసినట్లు మండల పశు వైద్యులు మల్లయ్య చెప్పారు. ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ను పశుపోశకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత నేత్ర వైద్యశిబిరానికి స్పందన




**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్ సహకారంతో మండలంలోని హస్సానాబాద్ గ్రామంలో బుధవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. సదరు శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంను మొదటిగా ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్ బాలకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో నేత్ర సంభంధిత వ్యాధులతో హాజరైన 380 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా 63 మందిని చుక్కల ఆపరేషన్కు గుర్తించి మిగిలిన అవసరమైన వారికి కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మల్లేష్, బాలకృష్ణ పాల్గొని వైద్య చికిత్సలు నిర్వహించారు. ఫౌండేషన్ ప్రతినిధులు కుంచనపల్లి కిరణ్, బండారుపల్లి సిద్దయ్య, మాగులూరి అరుణ, మన్నెం శ్రీనివాస్, అనుముల వెంకటరామరెడ్డి, అనంతవరం వెంకట్రావు, మరియు గ్రామ పెద్దలు షేక్ అబ్దుల్, షేక్ అజీజ్, జిలాల్ భాషా, మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

## ఆడపిల్లలు మంచి చెడుల పట్ల అవగాహన కలిగి ఉండాలి : సూపర్వైజర్ మాచర్ల జ్యోతి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** ఆడపిల్లలు సమాజంలోని మంచి చెడులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం అని అంగన్వాడి సూపర్వైజర్ మాచర్ల జ్యోతి తెలిపారు. బుధవారం మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజంలో జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా మగ పిల్లలు ఆడపిల్లలను తాకడానికి ప్రయత్నించినప్పుడు వారి ప్రవర్తనను గమనించి దూరంగా ఉండాలన్నారు. పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసుగల ఆడపిల్లలు సమాజం పట్ల అవగాహన లేక మోసపోతున్నారని ఈక్రమంలో తల్లిదండ్రులు అనేక నష్టాలను చవిచూడాల్సి వస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జాషువా వర్ధంతి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** స్థానిక గుర్రం జాషువ 54 వర్ధంతిని గుర్రం జాషువా కళా సమితి అధ్యక్షులు చల్లగుండ్ల సంతోష్ రావు ఎం ఆర్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి జరుపుకున్నారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ వెంకట్ రావు పాల్గొని ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా పల్నాడు జిల్లా వినుకొండ పక్కన గ్రామంలో జన్మించి ఎన్నో పద్యాలు రాసి కవి విశారదకవి, సామ్రాట్ కవి కోకిల బిరుదులు పొందిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు రామా ఇశ్రాయేలు మీసాల బాబు, సంద్రపాటే నాగేశ్వరరావు, దేగల అబ్రహం, యేసుపోగు సాగర్, కొమ్ము మరియదాస్, మంద ఏసోబు, మల్లవరపు రాఘువ, బుర్ర ఆదం, రాయపాటి హనుమంతరావు, ఆదాం మాతంగి, సునీల్ లక్ష్మణరావు, వర్ల రత్నం, నల్లాటి సుబ్బారావు, గుండాల ఆనంద్ పాల్గొన్నారు.

## పురుగుమందు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో వ్యవసాయ శాఖ అధికారులు పురుగుమందుల దుకాణాలపై గత వారం రోజులుగా వరుస తనిఖీలు నిర్వహిస్తున్నారు.గత పదిహేను రోజుల క్రితం తనికీలు నిర్వహించిన సమయంలో కిషన్ ఆగ్రో టెక్నాలజీ షాపు నందు అనధికారికంగా ఉన్న 7లక్షల 30వేల రూపాయల పురుగుమందులు సీజ్ చేసి వారి లైసెన్సును సస్పెన్షన్ చేశారు.అదేవిధంగా విత్తనాల షాపుల్లో బిల్లులు లేకుండా స్టాక్ రిజిస్టర్ లో తేడాలు ఉండడంతో సుమారు 4 లక్షల విలువైన విత్తనాలు అమ్మకాలు నిలుపుదల చేసినట్లు అధికారులు తెలియజేశారు. తనిఖీల్లో వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్లు,ఏడీఏ లు,ఏఓ లు పాల్గొన్నారు.

# కులరక్కసిని ఎదిరించిన కవిదిగ్గజం

- అసమానతలపై అక్షర యుద్ధం చేసిన జాషువా
- వైయస్సార్సీపీ, కాంగ్రెస్ పార్టీ, ఇతర దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జాషువాకు నివాళులర్పించారు





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఎక్కడైతే అవమానాలు ఎదుర్కొన్నాడో, అక్కడే ఎన్నో బిరుదులు, పురస్కారాలు అందుకుని.. కులరక్కసిని ఎదుర్కొన్న కవి దిగ్గజం గుర్రం జాషువా అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం 53 వ గుర్రం జాషువా వర్ధంతి ని పురస్కరించుకొని ముందుగా వైయస్సార్సీపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అనంతరం, రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జైపాల్ మాట్లాడుతూ మనిషిని ఔన్నత్యం వైపు నడిపించి, అసమానతలు తొలగించి, మానవ సమాజం సౌభాగ్యవంతంగానూ, సుఖశాంతులతోనూ జీవించాలని జాషువా ఆకాంక్షించారన్నారు. అందుకు దోహదపడే కవిత్వాన్ని రచించారని వివరించారు. ఆయన ధనం, ధాన్యం ఒకని పెత్తనం కింద ఉండరాదని ఆకాంక్షించారన్నారు. మానవ కళ్యాణాన్ని, శ్రామిక, పీడిత, జనోదరణ కోసం కవిత్వ రూపంలో తపించిన మహోన్నత వ్యక్తి జాషువా అన్నారు. అట్టడుగు స్థాయి వ్యక్తుల ఆర్తికి, ఆవేదనతోను ఆవేశంతోను అక్షరరూపం ఇచ్చిన దళిత దిగ్గజం జాషువా అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు కృపావరం, పూర్వ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు అచ్చుత శివప్రసాద్, కౌన్సిలర్ గుజ్జర్లపూడి చంటి, నందిగామ యలమంద, బండి మల్లిఖార్జున రెడ్డి,బట్లూరు కోటేశ్వరరావు, రాము, యాసారపు బుజ్జి,దళిత సంఘాల నాయకులు, వైయస్సార్సీపి పలు విభాగాల అధ్యక్షులు, బాధ్యులు తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ మార్గంలోని జాషువా విగ్రహానికి పూలమాల వేసినవారిలో చిలకా రమణయ్య, గుజ్జర్లపూడి సురేష్, పెద్దింటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ గుర్రం జాషువా చిత్రపటానికి 53 వ వర్ధంతి కార్యక్రమం పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడుతూ గుర్రం జాషువా గుంటూరు జిల్లా వినుకొండ పట్టణంలో జన్మించి తను చదువుకున్న రోజుల్లో కుల వివక్షతకు అంటరానితనానికి గురై ఎన్నో మానసిక బాధలను అనుభవించాడన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా, బీసీ సెల్ నాయకులు మంగళపురి శంకర్రావు, కాంగ్రెస్ నాయకులు కోటపాటి సాంబశివరావు, పార్టీ ఆఫీస్ ఇంచార్జి జెట్టి శేఖర్ సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్రావు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లెల్ల పాల్ రాజు మెకానిక్ శివ, పైర్థ జగదీష్, షేక్ మస్తాన్ వలి, షేక్ హైదర్ మీసాల శంకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలములోని కామేపల్లి గ్రామములో అధిక వర్షాలకు గురి అయిన పత్తి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి మరియూ గ్రామీణ ఉద్యాన సహాయకులు కరిముల్లా సందర్శించి నివారణ చర్యలు తక్షణమే తీసుకోవలని తెలిపారు. **నివారణ చర్యలు :-**

1. పొలంలో నిలిచిన నీటిని కాలువలు చేసి తీసివేయవలెను. 2. 1% %ఖచీూ%3 పొటాషియం నైట్రేట్ ( అనగా 250 గ్రాములు 22 లీటర్ల తైవాన్ (స్ప్రేయర్ కు) వారం రోజుల వ్యవధిలో పత్తి పంట పై పిచికారి చేయాలి. 3. కొంచెం తేమ ఆరిన తర్వాత ఒక ఎకరాకు 50 కిలోల డి.ఏ.పి , 50 కిలోల యూరియా మరియు 25 కిలోల న్యూ రేట్ ఆఫ్ పొటాష్ ను పొలంలో వేద పెట్టుకోవాలి లేదా మొక్కల దగ్గర పాదులు తీసి వేసుకోవాలి. 4. రసం పీల్చే పురుగులు పచ్చ దోమ పేనుబంక ల నివారణకు కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ 100 మిల్లీ లీటర్ల మందును 400 మిల్లీ లీటర్ల నీటిలో కలిపిన మందు ద్రావణాన్ని పత్తి మొక్కల కాండం మధ్యభాగం లో బొట్టు పెట్టుకుంటూ పోవాలి. ఈ పద్ధతిని పత్తి నాటిన 30 రోజులకు, 45 రోజులకు మరియు 60 రోజులకు పాటించాలి.5. కాండానికి మందు పూసే పద్ధతి పాటించనిచో, ఆకులకు 2 పచ్చపురుగులు దాటిన యెడల రీజెంట్ 2 మిల్లీలీటరు లేదా ఉలాల 0.3 గ్రాములు లీటరు నీటికి కలుపుకొని ఉధృతిని బట్టి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. 6. తేమ ఆరిన తరువాత గొర్రులు గుంటకలు నడుపుకొని కలుపు యాజమాన్యం చేసుకోవలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి ఉద్యాన సహాయకులు కరిమల్లా గ్రామీణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఉద్ధం సింగ్ సంస్మరణ సభ కరపత్ర ఆవిష్కరణ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఈ నెల 31వ తేదీన పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన కామ్రేడ్ ఉద్ధంసింగ్ 84వ సంస్మరణ సభను జయప్రదం చేయాలని పట్టణంలోని కుమ్మరిపాలెం నారాయణ స్కూల్ దగ్గర కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. 31వ తేదీన జరగనున్న సభలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుక చంద్రశేఖర్, పిడియం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు, ప్రజా కళ మండలి రాష్ట్ర కోశాధికారి ఉన్నం నాగేశ్వరరావు, ఎస్సీపీ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్రహం లింకన్ పాల్గొంటారని తెలిపారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి జె కృష్ణ నాయక్, షేక్ మస్తాన్ వలి, పిడిఎం జిల్లా అధ్యక్షులు కృష్ణ నాయక్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ భారత్ ద్వారా గ్రామాలలో అవగాహన గ్రామసభలు



**కారంపూడి, మేజర్ న్యూస్ :** కారంపూడి మండల పరిధిలోని లక్ష్మీపురం, బట్టు వారి పల్లి, ఇనుప రాజు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం స్వచ్ఛభారత్ జలజీవన్ మిషన్ సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించటం జరిగింది. సదస్సులలో పిఓపిఆర్డి సత్య ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సభల యొక్క ముఖ్య ఉద్దేశం 100% మరుగుదొడ్లు నిర్మించుకొని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా గుర్తించబడాలని అదేవిధంగా షెడ్లను కూడా సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నాలు చేయాలని మరియు జలజీవన్ మిషన్ కింద లక్ష్మీపురం బట్టు వారి పల్లి ఇనుప రాజు పల్లి గ్రామాలలో పనులు చేసి ఇంటింటికి కులాయి ద్వారా నీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, వ్యక్తిగతం పరిశుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారాసీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని తెలియజేశారు. లక్ష్మీపురం లో జరిగిన గ్రామ సభకు షేక్ బాల్ సైదులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, ముక్కంటి, వెలిశెట్టి పేరయ్య, సోమయ్య శ్రీకాంత్ శ్రీరాములు పేరం రాజు, గుర్రపు శాల శీను,రాజనాల శీను, జానపాటి రామయ్య,తగరం మేరీ స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్ వెంకటరమణ తదితరులుపాల్గొన్నారు.

## పారిశుధ్య మెరుగుకు కృషి చేయాలి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పారిశుధ్య మెరుగుకు మున్సిపల్ సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు చెప్పారు. పట్టణంలోని సుగాలికాలనీ, శాంతినగర్, పురుషోత్తమపట్నంలలో పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎక్కడా చెత్త నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. అవసరమైన చోట బీచింగ్, కాల్వల్లో దోమల మందు పిచికారి చేయాలని వెల్లడించారు.

# గొట్టుముక్కలలో పారిశుద్ధ్యం పరుగులు తీస్తుంది





**కంచికచర్ల జూలై 24 మేజర్ న్యూస్ :** మండలంలోని గొట్టుముక్కల గ్రామం లో గత వారం రోజులుగా పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు పరుగులు పెట్టిస్తున్నారు.ఇటీవల నిత్యం కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో పారిశుద్ధ్యం కుంటు పడకుండా మెరుగుపరచడం పై సర్పంచ్,ఉప సర్పంచ్ లు తుల్లిమల్లి రాజ్ కుమార్, గోగినేని అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి వనిత పర్యవేక్షణలో జెసిపి సహాయంతో, ప్రతి వార్డులలో పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు.కార్మికులతో వర్షపు నీరు ప్రవహించడానికి వీలుగా రహదారులకు ఇరువైపులా కాలవలు పూడికతీత పనులు జరుగుతున్నాయి.కాలవలో మురుగును పారిశుద్ధ్య కార్మికులతో తొలగించి, పిచ్చి మొక్కలను పీకించి, మురుగు నీరు ప్రవహించడానికి వీలుగా కాలవలు శుభ్రం చేయించారు.బాగా మురుగు ఉన్నచోట జెసిబి సహాయంతో తీసివేసి, పిచ్చి మొక్కలను తొలగించి, ట్రాక్టర్ టక్కులో వేసి యుద్ధ ప్రాతిపదికన బయటకు తరలించారు.గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని వర్షపు నీరు ఎక్కువగా నిలవ లేకుండా చూసుకోవాలని వారు సూచించారు. కాలవల కూడిక తీసిన ప్రాంతంలో బ్లీచింగ్ చల్లి శానిటేషన్ చేయించారు. గ్రామంలో జరుగుతున్న ముమ్మర పారిశుధ్య పనులకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి కేంద్రం ఐసీడీఎస్ పీడీ ఆకస్మిక తనిఖీ



**నందిగామ, జూలై 24, మేజర్ న్యూస్:** మండలం లోని అంబారుపేట అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాల ను బుధవారం ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిడి జి ఉమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల హాజ రుశాతం, వంటగది నీ పరిశీలించి పిల్లలకు ప్రభుత్వం అందజేస్తున్న మెనూఅమె పరిశీలించారు, పిల్లలను ఫ్రీ స్కూల్లో విద్యా బోధన పై పలు అంశాలను చిన్నారుల నుండిరాబట్టారు, అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలు కూరగాయల విత్తనాలు చల్లి మొక్కలు నాటారు, అంబర్పేట ప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె పరిశుభ్రత పై ఆమె అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు, నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించారు, పాఠశాలలో టాయిలెట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సదస్సులో ప్రత్యేక అధికారిని ఉమాదేవి బాల్యవివాహాలు జరిగే నష్టాలను తెలుపుతూ బాల్యవివాహా నిరోధక చట్టం పై పలు అంశాలను తెలిపారు, ఆడపిల్లలు 18 సంవత్సరాలు, పురుషులు 21సంవత్సరం నిన్నే తర్వాత వివాహం చేసుకోవాలని తెలిపారు, ఎంపీడీవో విశ్వనాథ్, సిడిపిఓ భాగ్య రేణుక మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే లక్ష రూపాయల జరిమానారెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరస్వతి అసిస్టెంట్ సిడిపిఓ కృష్ణకుమారి సూపర్వైజర్లు వెంకట్రావమ్మ,కరుణకుమారి, అంగన్వాడి టీచర్ బేబీ రాణి జిల్లా పరిషత్ హెచ్ఎం విజయలక్ష్మి మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో జుట్టు సంరక్షణ గైడ్

### కొబ్బరి, అలోవెరా మీ జుట్టును రుతుపవనాల నష్టం నుండి ఎలా కాపాడతాయి?




**విజయవాడ, జూలై 24, మేజర్ న్యూస్ :** వర్షాకాలం మండుతున్న వేడి నుండి ఒక రిఫ్రెష్ బ్రేక్ అందిస్తుంది, దీనితో చాలా మంది వర్షాకాలం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆహ్లాదకరమైన జల్లులు, చల్లని గాలులు వేసవి తర్వాత స్వాగతించే ఉపశమనాన్ని అందిస్తాయి. అయినప్పటికీ, రుతుపవనాలు తేమను పెంచుతాయి, వర్షపు నీటికి బహిర్గతం అవుడం వలన, ఇది మీ జుట్టును దెబ్బతీస్తుంది. గాలిలో అధిక తేమ వలన మీ జుట్టు చిట్లిపోవడం, తెగిపోయే అవకాశం ఉంది. ఈ సమయంలో, వర్షం వల్ల మీ జుట్టు మరింత దెబ్బతినకుండా కాపాడుకోవడానికి రెగ్యులర్ హెయిర్ కేర్ రొటీన్ను పాటించడం చాలా ముఖ్యం. చిట్లిపోవడాన్ని నియంత్రించడానికి, మీ జుట్టు యొక్క సహజ పోషణను రక్షించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో క్రమశిక్షణతో కూడిన హెయిర్ ఆయిలింగ్ ఒకటి. అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీ నిర్దిష్ట జుట్టు సమస్యల కోసం సరైన పదార్థాలు ఉన్న దాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. పారాచూట్ అడ్వాన్స్డ్ అలోవెరా ఎన్రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా, కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ప్రయోజనాలను మిళితం చేసి, చిట్లిపోవటాన్ని నియంత్రించడం అలాగే మీ జుట్టును మృదువుగా చేయడంతో పాటు, వర్షాకాలంలో అత్యంత సాధారణ జుట్టు సమస్యలను కూడా ప్రభావవంతంగా పరిష్కరిస్తుంది. అలోవెరా, కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ఈ ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగాలి (నిరాకరణ- టెక్నికల్ స్టడీ ఆధారంగా) చొచ్చుకుపోతుంది, దానితో మీ జుట్టును మృదువుగా చేస్తుంది అలాగే జుట్టు చిట్లిపోవటాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలోవెరా వర్షాకాలంలో మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందింది. ఈ రెండింటిని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క అద్భుతమైన పోషణ, అలోవెరా యొక్క కండిషనింగ్ ప్రయోజనాలు మృదువైన జుట్టును పొందడానికి మీకు సహాయపడతాయి, ఫలితంగా మీ జుట్టు మృదువుగా, చక్కగా ఉంటుంది. ఇది మీకు కావలసిన విధంగా, అత్యంత సులభంగా మీ జుట్టును స్టైల్ చేసుకునే అవకాశాన్ని ఇస్తుంది. మీరు వారానికి 2-3 సార్లు హెయిర్ ఆయిల్ అప్లై చేయవచ్చు. మీ తలపై, మీ జుట్టు కొనల వరకు సున్నితంగా మసాజ్ చేసుకొని, 30 నిమిషాల పాటు వదిలివేయండి. ఆ తర్వాత కడిగేయవచ్చు. కాబట్టి ఈ వర్షాకాలంలో, ఈ సింపుల్, అద్భుతమైన హెయిర్ కేర్ విధానంతో మీ జుట్టుకు అవసరమైన పోషణను అందించండి.



## ట్రిపుల్ ఐటీ లో మద్యం కలకలం

**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు పట్టణంలో గల ట్రిపుల్ ఐటీ కళాశాల క్యాంపస్ లో మద్యం బాటిళ్ళ కలకలం ఆలస్యంగా వెలుగు చూసింది. పగడ్బందీగా నిర్వహించే సెక్యూరిటీ మధ్య మద్యం బాటిళ్లు ఏ విధంగా క్యాంపస్ లోపలికి ప్రవేశించాయని దానిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో ఏరులై పారుతున్న మద్యం: ఎంతో ప్రతిష్టాత్మకంగా మహానేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన మానస పుత్రికగా భావించి రాజీవ్ గాంధీ సాంకేతిక విజ్ఞానిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ట్రిపుల్ ఐటి కళాశాలలను ఏర్పాటు చేశారు. పల్లె ప్రాంతాలలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ఇంజనీరింగ్ విద్యను అందించే లక్ష్యంతో ట్రిపుల్ ఐటీ లను వైయస్సార్ హయాంలో నెలకొల్పారు. ఇంతటి గొప్ప ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలో మద్యం ఏరులై ప్రవహించడంతో పలువురు విద్యావేత్తలు ఇవేమి పనులని ప్రశ్నిస్తున్నారు. క్యాంపస్ లోపలకు ప్రవేశించాలంటేనే సవాలక్ష ఆంక్షలుపెట్టే యాజమాన్యం, సెక్యూరిటీ లను దాటుకొని మద్యం బాటిళ్లు ఎలా లోపలికి ప్రవేశించాయని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సస్పెన్షన్ వేటు: ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లోకి మద్యం బాటిళ్ళ ప్రవేశం లో బాధ్యులైన నలుగురు విద్యార్థులు, నలుగురు సెక్యూరిటీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటుపడింది. దీనిపై ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇకపై ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## ఏపీ అసెంబ్లీలో ల్యాండ్ టైటిలింగ్ బిల్లు రద్దు హర్షనీయం

### రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్



**నందిగామ, జులై 24, మేజర్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీలో ల్యాండ్ టైటిలింగ్ బిల్లు రద్దుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలప డం హర్షనీయమని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్ అన్నారు. బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బిల్లును సభలో ప్రవేశపెట్టగా సభ్యులు అందరూ ఏకగ్రీవంగా సమ్మతి తెలిపారు. ప్రజల హక్కుల్ని హరించే ఈ బిల్లు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని సభ్యులు స్పష్టం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ బిల్లుని రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రభుత్వం దాన్ని నెరవేర్చుకుంది. గత ఐదేళ్లలో ప్రభుత్వ భూములన్నీ అన్యాక్రాంతం అయ్యాయన్న మంత్రి ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములను కబళించాలనే ఆలోచనతోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చారన్నారు. కోర్టుల జోక్యమే లేకుండా టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పేరిట ఎవరైనా వ్యక్తిని నియమించేలా నిబంధనలు మార్చారని విమర్శించారు. అందుకే చట్టం రద్దుకు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. మంత్రి ప్రతిపాదనను జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, తెలుగుదేశం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బీజేపీ నుంచి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సమర్థించారు. చట్టం రద్దుతో ప్రజలు మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలోని భూములన్నింటినీ కొట్టేయాలనే ఉద్దేశంతోనే జగన్ ఈ చట్టాన్ని తెచ్చారన్నారు. నీతిఆయోగ్ చెప్పలేని నిబంధనల్ని కూడా చట్టంలో చేర్చారని విమర్శించారు.ఈ చట్టం తీసుకురావడం చాలా సమస్యలకు దోహదం చేసిందని, ప్రజలు చైతన్యవంతులను చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎక్కడికక్కడ ఆందోళన చేశారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మింగేసే పరిస్థితి వచ్చేదని, ఇప్పటికే రాష్ట్రంలో భూ వివాదాలు పెరిగిపోయాయి.గత ఐదేళ్లలో చాలా అవకతవకలు జరిగాయని తెలిపారు. భూమి అనేది తరతరాలుగా వారసత్వం నుంచి వస్తుందని, ప్రభుత్వ ముద్ర వేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వడం అనవాయితీ అని పేర్కొన్నారు. వివాదాలు పరిష్కారం చేయకుండా మరింత పెంచుతున్నారని, చట్టాన్ని అమలులోకి తెస్తూ జారీ చేసిన జీవో నం.512 రహస్యంగా దాచిపెట్టారని తెలిపారు. చాలా ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని అధికారంలోకి రాగానే రద్దుచేస్తామని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు.

## అర్హత కలిగిన వారికి గ్రేడ్ 3 ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా కార్యవర్గ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయ లక్ష్మి నీ బుధవారం. కలసి గ్రేడ్ 3 ఏ ఎన్ ఎం లను అర్హత ప్రాతిపదికన ఎం పి హెచ్ ఈ (ఎఫ్) గా పదోన్నతి కల్పించాలని ప్రభుత్వం విడుదల చేసిన గజెట్ నోటిఫికేషన్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీంతోపాటు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ లక్ష్మి మాట్లడుతూ దీనికి సంబంధించిన మెరిట్ లిస్ట్ తయారు చేశామని , మార్గదర్శకాలు రాగానే పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎ పి జి ఏ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేసి , డాక్టర్ విజయ లక్ష్మి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషాతో పాటు జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కరీముల్లా షాఖాదరి , కోశాధికారి పోతురాజు, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, నగర శాఖ ఉపాధ్యక్షులు వజ్జా పెదరత్తయ్య , సంయుక్త కార్యదర్శి లక్ష్మీ నారాయణ, మహిళా విభాగం సహ అధ్యక్షురాలు హేమలత, కార్య నిర్వాహక కార్యదర్శి ఆశా సజనీ , తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** పునీత శౌరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత శాతం సాధించాలని గుంటూరు డిప్యూటీ డిఈఒ పి. వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థులు మంచి చదువులు అభ్యసించి తల్లిదండ్రులకు, ముట్లూరు గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం ముట్లూరు గ్రామంలో పునీత శౌరి ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సర నందు పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా అభివృద్ధి పథంలో నడిపించాలని నడుంబిగించారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించేందుకు మరియు ముట్లూరు గ్రామ చుట్టుపక్కల ఉన్న కోవెలమూడి కారంపూడిపాడు గ్రామాల నుండి వచ్చే విద్యార్థుల రవాణా సౌకర్యం కల్పించేందుకు అయ్యే రవాణా ఖర్చులను భరించుటకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కు పూర్వ విద్యార్థులు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పిల్లల భవిష్యత్తు



నిమిత్తం పాఠశాలకు సహాయ సహకారాలు అందజేయగలరని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ దిలీప్ కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరు విద్యను ప్రోత్సహించాలని చిన్నారి పిల్లల భవిష్యత్తును కాపాడాలని గుంటూరు నారాయణ విద్యాసంస్థల ఎజియం దాసం శివ నాగరాజు అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రత్తి జయపాల్, దాసం శివ నాగరాజు, గుంటుపల్లి సుందర రావు, మేకల శ్రీనివాసరావు, పోనకల నాగరాజు, చాగంటి చంద్రశేఖర్, తోకల అరుణ, పులికోండ వైదేహి, మొవ్వా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.










# ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి సృజన ఆదేశాల మేరకు ప్రతి బుధవారం స్పెషల్ ఆఫీసర్లకు కేటాయించిన నియోజకవర్గంలో పర్యటించి అక్కడున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గానికి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ జనరల్ డాక్టర్ ఏ మహేష్ బుధవారం నాడు జోనల్ కమిషనర్ వన్ రమ్య కీర్తన తో కలిసి పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న 225, 226 సచివాలయాలు, వెలగపూడి లక్ష్మణ దత్తు ఎలిమెంటరీ పాఠశాల, బాప్టిస్ట్ పాలెం యు పి హెచ్ సి, కేదరాశ్వర్ పేట లోని అంగన్వాడి కేంద్రాలు, ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా 225, 226 సచివాలయాలు పర్యటించి సచివాలయంలో ఉన్న అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, పరిశీలించారు సచివాలయం సిబ్బందితో మాట్లాడి డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహణ, తాగునీటి పరీక్షలు గురించి కచ్చితంగా చేయాలని తెలిపారు. తదుపరి వెలగపూడి లక్ష్మణ దత్తు ఎలిమెంటరీ స్కూల్ లో పర్యటించి పిల్లలతో మాట్లాడి వారిని గణితంలో ప్రశ్నలు అడిగారు, స్కూల్లో ఉన్న మరుగుదొడ్లను, స్కూల్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. తదుపరి కేదారేశ్వరపేట-2, కేదారేశ్వరపేట-3, లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పర్యటించి అక్కడ పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, దినదిన మెనూ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు పర్యటించి జరుగుతున్న ఇమ్యునైజేషన్, ప్రతిరోజు ఎంతమంది ఓపి కీ వస్తున్నారు, వారికి ఎటువంటి ట్రీట్మెంట్ ని ఇస్తున్నారు అని పరిశీలించారు. చివరగా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులతో మాట్లాడారు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇచ్చే ఆహారంలో నాణ్యత మరుగుదొడ్లలో పరిశుభ్రత ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. వార్డెన్ రూమ్ లో ఉన్న రిజిస్టర్ లను చూశారు, మూమెంట్ రిజిస్టర్ కచ్చితంగా పాటించాలని, ప్రతి విద్యార్థి ఇన్ అండ్ అవుట్ కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# అధ్వానంగా రహదారి బంగ్లా రోడ్డు

**నందిగామ, జూలై 24, మేజర్ న్యూస్:** పట్టణం లోని వాటర్ ట్యాంకు రహదారి బంగ్లా వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. నిత్యం రహదారి బంగ్లాకు వచ్చే వివిఐపీలు, వాటర్ ట్యాంకు వద్దకు వచ్చే వాహనదారులు అక్కడి ప్రజలు, పెద్దవాళ్లు పిల్లలు నడిచే పరిస్థితి లేకుండా గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండడం వలన అంతా బురదమయం ఐ ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా వాటర్ ట్యాంక్ వద్ద నుంచి ఆటో స్టాండ్ వరకు కాలువలు పూడిక తీయక దాదాపు 5 సంవత్సరాలు అయినది. ఎన్నిసార్లు చెప్పినా పైపైన మాత్రమే ఈ కాలువ పూడికలు తీయడం జరుగుచున్నది అలా తీయడం వల్ల రోడ్లమీదకి మురికి నీరు వచ్చి దోమలు తయారయ్యి జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం రాకపోకలతో ఉండే ఈ రోడ్డు దుస్థితి దారుణంగా తయారయింది. రోజుకి ఒక్కళ్ళయినా సరే ఈ బురదలో పడాల్సిందే స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు, ఆటోలు, కార్లు, వాటర్ ట్యాంకులు నిత్యం ఉదయం లేచిన దగ్గర్నుంచి పండుకునే వరకు ఈ రోడ్డు లో ఏదో ఒక బండి తిరుగుతూనే ఉంటుంది.గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వానకు గుంత ఎక్కువ అవ్వడం వల్ల స్కూల్ వెళ్లే పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు వైపు వెళ్లే పరిస్థితి లేకుండా పెద్ద గుంతలు ఏర్పడి బురదమయం అయ్యి పిల్లలు జారి పడుతున్నారు. ఈ కాలువలో



పూడిక తీయక దోమలతో ఇక్కడ నివసిస్తున్న ప్రాంత ప్రజలు జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.దయచేసి దీన్ని సంబంధిత అధికారులు ఈ రోడ్డు మరమ్మత్తులు కాల్వపుడికలను పట్టించుకోవలసినదిగా వాహనదారులు, ప్రాంత ప్రజలు, విద్యార్థులు, తదితరులు కోరుతున్నారు.

# పచ్చదనంతో వాయు కాలుష్యం నియంత్రణ





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కాలుష్య నియంత్రణకు విజయవాడ నగర పాలక సంస్థ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కెవి సత్యవతి బుధవారం ఉదయం అజిత్ సింగ్ నగర్ సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 36 డంపింగ్ స్టేషన్లో, ఏడు ఎస్టిపిలలో, కార్బన్ ఉద్గారాలు తగ్గించి ప్రజలకు వాయువులో



ఆక్సిజన్ శాతాన్ని పెంచి కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని తగ్గించే దిశగా విజయవాడ నగరపాలక సంస్థ 1000 కి పైగా మొక్కలను నాటుతోందని, మొక్కలను నాటడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాని కల్పించవచ్చని, విజయవాడ నగర పరిధిలో ఉన్న ప్రతి సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లోనే కాకుండా 36 డ్రైనేజీ పంపింగ్ స్టేషన్లో కూడా మొక్కలను నాటుతు, విజయవాడ నగరపాలక సంస్థ వాయు కాలుష్యాన్ని నియంత్రించే విధంగా అడుగులు ముందుకు వేస్తుందని, కాలుష్య రహితమైన సమాజాని కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ కే వి సత్యవతి తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ డివిజన్ వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా వాలీబాల్ శిక్షణా కార్యక్రమం

**గన్నవరం, జూలై 24, మేజర్ న్యూస్ :** గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ శిక్షణా కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వర్ధమాన క్రీడాకారులకు వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు కే.వి.ఆర్ కిషోర్ స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి జాతికి అందించేందుకు వాకర్స్ అసోసియేషన్, వాలీబాల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రోత్సాహస్తున్నట్లు అధ్యక్షులు కిషోర్, కార్యనిర్వాహక కార్యదర్శి ధనియాల నాగరాజు తెలిపారు. అలాగే త్వరలో అందరి సహకారంతో క్రీడా ప్రాంగణంలో క్రీడా ప్రేమికుల అందుబాటులోకి ఓపెన్ జిమ్ తెస్తున్నట్లు కిషోర్, నాగరాజులు తెలిపారు.

## సరసమైన ధరలకే నాణ్యమైన సరుకులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సరసమైన ధరలకే నాణ్యమైన సరుకులు ప్రభుత్వ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం డివిజన్ తూనీకలు, కొలతల ఇన్స్పెక్టర్ ఎన్ ఈశ్వరరావు అన్నారు. అవనిగడ్డ మోర్ సూపర్ బజార్లో ఏర్పాటు చేసిన స్టాల్‌ను దివి వినియోగదారుల పరిరక్షణ మండలి అధ్యక్షులు లకనం నాగాంజనేయులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలకు ఆహార పదార్థాలు అమ్మిన, తూనీకలు, కొలతలలో మోసాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిపిటి స్టీమ్ రైస్ 49 రూపాయలకు, పచ్చి సోనామసూరి బియ్యం 48 రూ॥లకు, దేశవాలి కందిపప్పు 160 రూ॥లకు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రైతు బజార్‌లలో రిటైల్ దుకాణాల వద్ద ఈ స్టాల్స్‌ను తూనీకలు, కొలతల శాఖ, సివిల్ సప్లై వినియోగదారుల సమైక్య ఆద్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మోర్ సూపర్ బజార్ మేనేజర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యంకి వెంకటరమణయ్య జయంతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పద్మశ్రీ గ్రహీత గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 134 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రేడ్ 1 గ్రంథాలయంలో బుధవారం అయ్యంకి వెంకట రమణయ్య జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని గ్రంథాలయ అధికారి జె ప్రభుదాసు అయ్యంకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అరిపంచి గ్రంథాలయాల అభివృద్ధికి అయ్యంకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, డిఎస్‌సి అభ్యర్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన బిజెపి నేతలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మంగళవారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు అనుకూలంగా సమాన ప్రాతిపదికన నిధులు కేటాయించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు కేటాయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని మోదుమూడిలోని మండల పార్టీ అధ్యక్షురాలు బి విజయలక్ష్మీ ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలకు అన్నీ విధాలుగా మేలు చేకూరేలా నిర్ణయం తీసుకున్నారని, పోలవరం నిర్మాణం కోసం కూడా నిధులు కేటాయించి ప్రజల జీవనాడిని అభివృద్ధి చేసేలా నిర్ణయం తీసుకోవడం పట్ల బిజెపి నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌలు రైతుల కన్వీనర్ జివి నగరాయులు, నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకట గిరి, నియోజకవర్గ కౌలు రైతు కన్వీనర్ భూపతి సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు భోగాది చంద్రశేఖర్, కన్నా వెంకటేశ్వరరావు, నాగాయలంక మండల బిజెపి అధ్యక్షులు బి మురళీ, సనకా అంజనాదేవి, బచ్చు రాము, మత్తి ఆంజనేయులతో పాటు పలువురు బిజెపి అభిమానులు తదితరులు పాల్గోనగా స్వీట్లు పంపిణీ చేశారు.

## డిసెంబర్ 28,29 తేదిలలో రచయితల మహాసభలు

అవనిగడ్డ మేజర్ న్యూస్ : 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలను డిసెంబర్ 28,29 శని, ఆదివారాలలో విజయవాడ కె.బి.ఎన్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం విలేకరులకు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలు (1975) స్వర్ణోత్సావాల సందర్భంగా 2024 డిసెంబర్ 28,29 తేదీలలో విజయవాడ కొత్తపేట కాకరపత్తి భవన్నారాయణ కళాశాలలో జరగనున్నాయని, ఉభయ రాష్ట్రాలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులు, సాహితీ ప్రముఖులందరిని తప్పక పాల్గోనాలని ఆహ్వానిస్తున్నారు. యువ కవుల వికాస వేదికగా అవతరించిన మిని కవితకు ఇదోక స్వర్ణోత్సవ సందర్భం అన్నారు. ఈ మహా సభలలో పలు అంశాలపై ప్రసంగాలు, సదస్సులు, కవి సమ్మేళనాలు, ఎంపిక చేసిన 100 మంది యువ కవులతో ఆలపించడం, ప్రత్యేక కవితోవైభవ సభ, ఎన్నో ఇతర సాహితీ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

**యువ రచయితల సమ్మేళనం :** యువతరంలో తెలుగు జాతియుత భావాన్ని ప్రోది చేసే లక్ష్యంతో ఈ మహా సభలలో ప్రత్యేకంగా యువ రచయితల సమ్మే ళనం నిర్వహిస్తామని, పాత్రికేయ దిగ్గజం, రామోజీరావ్ యువతలో సాహిత్యాభిమాని వేశానికి కృషి చేసిన గుంటూరు శేషేంద్ర శర్మ, అద్దెపల్లి రాంమోహన్‌రావు, కావలి బొర్రయ్య వంటి ప్రముఖుల పేర్లతో వేదికలు ఉంటాయని యువతి యువకులలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉంటుందని, యువతలో సాహితీ ప్రతిభకు సానపట్టే అనేక కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు. 40 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువ రచయితల కోసం పలు సాహిత్య ప్రక్రియలపై కార్యశాలలు(వర్క్ షాపు)లు ఉంటాంయని 1 పద్యరచన,2 వచన కవిత, మిని కవిత 3 కథ, నవల 4 గేయాలు, గజల్స్ 5 దృశ్య శ్రవ్య నాటకాలు 6 వ్యాస రచన, పరిశోధన, గ్రంథ పరిరక్షణ 7 బాల సాహిత్యం 8 అనువాద ప్రక్రియ 9 సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మిడియా వినియోగం మొదలగు అంశాలపై ఆ యా రంగాల్లో ప్రసిద్ధులైన సాహితీ మూర్తులు, సాంకేతిక నిపుణులు శిక్షణ ఇస్తారని, శిక్షణలో పాల్గోన ప్రతి ఒక్కరికి ధృవీకరణ పత్రాలు, ఉత్తీర్ణత పత్రాలు ఉంటాయన్నారు. ఈ మహాసభల్లో రచయితలు, విద్యార్ధులు కూడా ప్రతినిధులుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కృష్ణా జిల్లా రచయితల సంఘం, ప్రపంచ తెలుగు రచయితల సంఘం జీవిత సభ్యులుగా కూడా ప్రతినిధులుగా నమోదు చేసుకోవాలని, ప్రతినిధులకు మాత్రమే ఈ మహాసభలలో ఏ అంశంలోనైనా పాల్గోనే అవకాశం ఉంటుందని ప్రతినిధి రుసుముగా 500 రూ॥ చెల్లించేందుకు ఆఖరి తేది 2024 సెప్టెంబర్ 30 వ తేది అన్నారు. ప్రతినిధులు వసతి సొంతంగా ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని విద్యార్ధులకు ఉచిత డార్మెటరీ సౌకర్యం కూడా ఉందన్నారు. ప్రపంచ 6 వ తెలుగు మహా సభలకు గౌరవ అధ్యక్షులుగా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షులుగా గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా డా॥ జివి పూర్ణచంద్‌లు వ్యవహరిస్తారన్నారు. ఇదే ప్రతి ఒక్కరూ ఆహ్వానంగా భావించి సభను విజయవంతం చేయాలన్నారు.

# మేలైన పద్ధతులు అవలంబించి మంచి దిగుబడులు సాధించాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించి మంచి దిగుబడులు సాధించి, అధిక ఆదాయం పొందే విధంగా జిల్లాలో పొలంబడి (ఫార్మర్ ఫీల్డ్ స్కూల్)రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీకోసం సమావేశ హాలులో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాలపై జిల్లాస్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల మార్గదర్శకాలు సూచనలు పాటిస్తూ విత్తనం నుండి విక్రయం వరకు అవసరం మేరకు మాత్రమే ఎరువులు పురుగు మందులు వాడుతూ పంటలు పండించాలన్నదే అగ్రికల్చర్ ప్రాక్టీస్ )పొలంబడి ముఖ్య ఉద్దేశం అన్నారు. 233 పురుగు మందుల అవశేషాలు 7 పారామీటర్లలో ల్యాబ్ లో పరీక్ష చేసి సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. మేలైన యాజమాన్య పద్ధతులతో అన్ని రకాల పంటలలో( ప్రత్తి పంట తప్ప) 14 వారాల పాటు రైతులకు శిక్షణ ఇవ్వటం, చివరిలో ఎరువుల, పురుగు మందుల అవశేషాల శాతం పరీక్ష చేసి సర్టిఫికెట్ జారీ చేసే నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు వారు పండించిన పంటలో ఎంత శాతం పురుగు, ఎరువుల అవశేషాల శాతం ఉందో నిర్ధారణ చేసి ఖీూూా× మార్గదర్శకాలకు అనుగుణంగా సర్టిపై చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ సేంద్రియ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అథారిటీ వారు రైతులకు ×చీణ ‡ూా సర్టిఫికెట్ ఇస్తారని, ఈ సర్టిఫికెట్ ఆధారంగా రైతులు 135 దేశాలలో సొంతం గా రైతు లేదా రైతు గ్రూప్ లు వారి ఉత్పత్తులను నేరుగా మంచి ధరకు అమ్ముకునే అవకాశం వుందన్నారు. ఈ కాన్సెప్ట్ క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పొలంబడిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు వ్యవసాయ శాఖ నాచురల్ ఫార్మింగ్ డిపిఎం కె. పార్థసారథి, గూడూరు, బంటుమిల్లి మండల వ్యవసాయ అధికారులు జి.వి. శివప్రసాద్, బి.శివరాం కృష్ణ ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులకు శిక్షణ ఇచ్చారని, అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయలకు వీరు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ సుధారాణి, డిడి మనోహర్, ఏడి కే శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టిన పనులను పూర్తి చేయాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఖనిజ ఫౌండేషన్స్ ట్రస్ట్ (డీ ఎం ఎఫ్ టీ) నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా ఖనిజ ఫౌండేషన్స్ ట్రస్ట్ నిధుల వినియోగంపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డీఎంఎఫ్‌టీ నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, అందుకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు ఇంకా మొదలుకాని పనులకు టెండర్ ప్రక్రియ మొదలు పెట్టి పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు ఏ ఏ పనులు పూర్తయ్యాయి, టెండర్లు పిలిచి పెండింగ్ లో ఉన్న పనుల వివరాలు, టెండర్లు పిలవాల్సిన పనులు, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో శాఖల వారీగా రిపోర్టును సమర్పించాలన్నారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే రూపొందించి ఆలస్యం చేయకుండా సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ విజయ కుమారి, ఇరిగేషన్ డ్రైనేజ్ ఈఈ విజయలక్ష్మి, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు, భూగర్భ గనుల శాఖ సూపరింటెండెంట్ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ర్యాగింగ్ పెనుభూతాన్ని నివారించగలం






**జగ్గయ్యపేట : జూలై 24 మేజర్ న్యూస్ :** పట్టణంలో జేఆర్సి- విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో జరిగిన ర్యాగింగ్ నివారణ అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి పాల్గొని ప్రసంగించారు. కళాశాలలో జూనియర్ విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు చేసే వికృత చేష్టలనే ర్యాగింగ్ అంటారు అని విలువైన జీవితాలను ర్యాగింగ్ కి బలికాకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని న్యాయమూర్తులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థుల భవిష్యత్తు అర్థాంతరంగా ముగుస్తుందని, ర్యాగింగ్ పట్ల చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని ర్యాగింగ్ చట్టాలను గురించి వారు వివరించారు. నేటి యువత విపరీత పెడ ధోరణలను అలవర్చుకోకుండా, ర్యాగింగ్ జరగకుండా ఉండటం కోసం ముందస్తుగానే అవగాహన సదస్సులను ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన, విద్యార్థుల యొక్క విలువైన జీవితాలను కాపాడిన వాళ్ళమవుతామని అన్నారు. కావున ర్యాగింగ్ జరగక ముందే ప్రతి కళాశాలలో ఇటువంటి అవగాహన సదస్సు నిర్వహించడం ముఖ్యమని ఈ సందర్భంగా న్యాయమూర్తులు తెలిపారు. నేటి విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరమని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గత నెలలో కృష్ణా యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ రెండవ,నాలుగవ సెమిస్టర్ లలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకు న్యాయమూర్తుల చేత ప్రోత్సాహక మెమొంటోలను బహుకరించడం జరిగింది. జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాక. సుందరరావు ఏజిపి టి.లక్ష్మీనరసింహారావు, కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకటరాజీవ్,కొల్లా నాగ రమేష్, జల్లా తిరుపతిరావు, వివిఎల్ నారాయణరావు, న్యాయవాదులు గోపినాథ్, మెట్టెల ఆంజనేయులు, దాసరి నాగేశ్వరరావు,దేశింగ్ రాజు,కృష్ణ, విజయకుమారి, మనోహర్,కోర్టు సిబ్బంది, పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు శిబిరాన్ని ప్రారంభించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పరాస్‌పేట సెంటర్లో జనసేన నాయకులు కొట్టే వెంకట్రావు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు లశిబిరాన్ని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీతో ముగిస్తున్న క్రియాశీలక సభ్యత్వ నమోదుకు జనసేన కృషి చేయాలని నియోజకవర్గ పరిధిలో అన్నిచోట్ల సభ్యత్వ నమోదుకు ఆన్లైన్ యాప్ ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్మిక కర్షక సోదరులకు అండగా ఉంటుందని 5.లక్షల రూపాయలు ప్రమాదంలో మరణించిన వారికి లేదా పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి బీమా రూపంలో అందుతుందని, ప్రమాదంలో గాయపడి అవయవాలు కోల్పోయిన వారికి రెండు లక్షల 50 వేలు గాయపడిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు అందజేయబడుతుందని తెలిపారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు శిబిరాన్ని ఏర్పర్చిన కొట్టే వెంకట్రావు మాట్లాడుతూ జనసేన పార్టీ పట్ల ప్రజల ఆదరణ పెరిగిందని క్రియాశీలక సభ్యత్వం కోసం కుల మతాలకు అతీతంగా ప్రజలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా కార్మికులకు నిరుపేదలకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు తో పాటు బీమా వర్తిస్తూ జీవితాలకు భద్రతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వాలిశెట్టిమల్లి గడ్డంరాజు, వంపుగడవల చౌదరి, యర్రంశెట్టి నాని, మహమ్మద్ భాషి, శాయనశివ, తోట భాస్కర్, మంత్రి పృధ్వి, కొలపల్లి గణేష్, కర్రి ప్రకాశ్, పాల సురేశ్, తిరుమలశెట్టిరాజు, సుంకర రాజశేఖర్ జనసేన పార్టీ నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వాన్ని ప్రారంభించిన దాసరి



**కృత్తివెన్ను, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామని జనసేన సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ అన్నారు ఈ మేరకు కృత్తివెన్ను మండలం మండలం చందాల గ్రామం లో క్రీయశీల సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ జనసేన కార్యకర్తల క్రియాశీల సభ్యత నమోదు కార్యక్రమం నియోజకవర్గ లో గల అన్ని మండలాలలో నిర్వహించడం జరుగుతుందని జనసేన కార్యకర్తలు ప్రతి ఒక్కరూ క్రియాశీల సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు .

## అమ్మవార్లకు ఆషాడ సారి సమర్పించిన శ్రీ దుర్గాశివసాయి సేవా సంఘం



**జగ్గయ్యపేట జులై 24 మేజర్ న్యూస్:** మండలం లోని, వేదాద్రి గ్రామములో పావన కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు శ్రీ రాజ్య లక్ష్మీ, శ్రీ చెంచు లక్ష్మీ అమ్మవార్లకు శ్రీ దుర్గా శివ సాయి సేవా సంఘము, పరిటాల వారు ఆషాడ సారే సమర్పించినారని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు. అనంతరం వారికి వేద పండితులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



## శ్రీ యోగానంద స్వామి వారి కౌలు భూములకు బహిరంగ వేలం పాటలు

**జగ్గయ్యపేట జులై 24 మేజర్ న్యూస్ :** మండలంలోని, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు చెందిన మండలంలోని, వేదాద్రి, రావిరాల, బండిపాలెం గ్రామములోని కౌలు భూములు '5' బిట్లు సర్వే నెం.లు 100, 11-1, 150, 207-1, 83 లో య. 2.00 సెంట్లుబీ య.2.00 సెంట్లుబీ య.5.00 సెంట్లు, య.3.50 సెంట్లుబీ య.3.50 సెంట్లుకి 1 సం.ము కాలపరిమితికి బుధవారం దేవస్థాన కార్యాలయము నందు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వియల్. ఇందిరాదత్తు అధ్వర్యములో పి. సీతారామయ్య, కార్యనిర్వహణాధికారి, శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానము, అంబారుపేట గ్రామం, నందిగామ మండలం, వారి పర్యవేక్షణలో కౌలు వేలము పాటలు నిర్వహించగా రు. 75,000/- లు ఆదాయము వచ్చినది. గత సంవత్సరము కౌలు కన్నా '5' బిట్ల పై రు. 10,185/- లు పెరిగినది. ఈ వేలము పాటలకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ప్రతినిధి పి. రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు. అలాగే అనివార్య కారణముల వలన బుధవారం నిర్వహించవలసిన హుండీ లెక్కింపు వాయిదా వేయడమైనది.

## వైద్య ఆరోగ్య శాఖ లో దారుణం ఉన్నతాధికారుల వేధింపులకు ఉద్యోగి బలి



మచిలీపట్నం, మేజర్న్యూస్ : కాకినాడ వైద్య ఆరోగ్య శాఖ లో యుడిసి గా పని చేస్తున్న రాధా కృష్ణ అనే ఉద్యోగిని, చాలా రోజులుగా ఉన్నతాధికారులు వేధింపులకు గురిచేయడంతో,తీవ్ర మనస్తాపానికి గురి అయిన ఉద్యోగి, బుధవారం తెల్లవారు జామున యానం వంతెన పైనుండి గోదావరి లో దూకి ఆత్మ హత్యాయత్నం చేసినట్లు గా సమాచారం. ఇప్పటివరకు యుడిసి అదృశ్యం పై ఎటువంటి సమాచారం లేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సీనియర్ అసిస్టెంట్ చావుకు కారణమైన అధికారిని సస్పెండ్ చేయాలని సంఘం నాయకులు కోరుతున్నారు.

## చంద్రబాబు సమర్థత వల్లే ఏపీ రాజధానికి నిధులు



**కృత్తివెన్ను జులై 24 మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అగ్ర తాంబూలం ఇవ్వడం పట్ల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థత వల్లే రాష్ట్రానికి కేంద్రం అగ్ర తాంబూలం అందించిందని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అలాంటి నాయకుడిని ఎన్నుకోవడం ఆంధ్ర ప్రజలు చేసుకున్న పుణ్యం అన్నారు. అమరావతి రాజధానిగా నిర్మించుకునేందుకు అడ్డంకులు తొలగిపోయాయని త్వరలో సుందరమైన రాజధాని నిర్మించుకునేందుకు త్వరితగతిన అడుగులు పడతాయన్నారు. ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం కూడా పూర్తిగా సహకరిస్తానని కేంద్రం చెప్పడం హర్షించదగ్గ విషయం అన్నారు. దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా ఉంటుందన్నారు. పెడన నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ విశేషమైన కృషి చేస్తున్నారని రత్తయ్య సంతోషం వ్యక్తం చేశారు.

## పర్మినెంట్ బిల్డింగును వెంటనే ఏర్పాటు చేయాలి

**గన్నవరం, జులై 24, మేజర్ న్యూస్ :** హాస్టల్ విద్యార్థులకు పర్మినెంట్ బిల్డింగు ను వెంటనే ఏర్పాటు చేయాలి. ఏ ఐ ఎస్ వైఫ్ రాష్ట్ర కోశాధికారి యం సాయి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయికుమార్ మాట్లాడుతూ హాస్టల్లో ప్రధానంగా పర్మినెంట్ బిల్డింగు లేకపోవడం . రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ బిల్డింగు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉంది కానీ గతంలో ఉన్నటువంటి బిల్డింగు శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి సమయంలో విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టిన తర్వాత మరమ్మత్తులు చేయకుండా అక్కడ నుంచి వేపగుంటలో ఒక ప్రైవేట్ బిల్డింగ్ అద్దెకు తీసుకొని అందులో హాస్టల్ నడపడం జరుగుతుంది. ఈ బిల్డింగ్ లో 80 మంది విద్యార్థులు ఉండగా వాళ్ళు పడుకోవడానికి కూడా చాలా కష్టంగా ఉంది కావున వెంటనే విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పక్షాన ఏఐఎస్ఎఫ్ గా కోరుతున్నాము. లేని పక్షాన వచ్చేనెల ఆగస్టు 7 వ తారీఖున కృష్ణాజిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందర ఆందోళన కార్యక్రమం విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కన్వీనర్ సాదిక్, నాయకులు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమాంజలి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్లు




పెడన, మేజర్ న్యూస్ : సామాజిక సేవలలో భాగంగా ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించామని ఆ సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ హెలెన్ అన్నారు. ఈ సందర్భంగా సిస్టర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ నందు నిరుపేదలైన మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి సుమారు 11 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లను ఉచితముగా అందించడం జరిగిందన్నారు .మహిళలను స్వయం ఉపాధి పొందడం, వారి స్వంతంగా నిలబడడం. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కుటుంబానికి గొప్ప ఆశీర్వాదం, ఆసరాగా ఉండాలని ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు మహిళలు తదితరులు ఉన్నారు.

## మచిలీపట్నంని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** గత వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో మచిలీపట్నంలో అభివృద్ధి కుంటుపడిందని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.వి.ఫణి కుమార్ మండిపడ్డారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి లు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో మచిలీపట్నం అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి గత వైసిపి పాలన ద్వారా నిర్లక్ష్యమైన మచిలీపట్నంలో డ్రైనేజీ వ్యవస్థను, ప్రతి ఇంటికి మంచినీరు అందించడమే లక్ష్యంగా ను, శానిటేషన్, విద్యుత్ దీపాల మెరుగుదల తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

## శాంసంగ్ గెలాక్సీ జెడ్‌ఫోల్డ్ 6, జెడ్‌ఫ్లిప్ 6లకు అద్భుత స్పందన




**విజయవాడ, మేజర్ న్యూస్:** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎల క్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, తమ ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్‌లు, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 కోసం రికార్డ్ స్థాయిలో ముందస్తు బుకింగ్ లను అందుకున్నట్లు ప్రకటించింది. మొదటి 24 గంట ల్లో, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ప్రీ-ఆర్డర్‌లు మునుప టి తరం ఫోల్డబుల్‌లతో పోలిస్తే 40 శాతం అధికంగా జరిగాయి. తద్వారా కొత్త జెడ్ సిరీస్ భారతదేశంలో అత్యంత విజయవంతమైనదిగా నిలిచింది.

## ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో-ఛైర్‌పర్సన్ గా బన్సీధర్ బండి




**విజయవాడ, మేజర్ న్యూస్:** స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్, బన్సీధర్ బండి, 2024-25 సంవత్సరానికి గానూ అసోసియే టెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో-ఛైర్‌పర్సన్‌గా నియమితుల య్యారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన అసోచామ్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సంయుక్త సమావేశంలో ఈ నియా మకం వెల్లడించారు. తన నియామకం గురించి బండి మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ కు కో-ఛైర్‌పర్సన్‌గా నియమించబడడం గౌరవంగా భావిస్తు న్నానని తెలిపారు. తన సహచర కౌన్సిల్ సభ్యులు, పరిశ్రమ సహచరులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు.

## పులిగడ్డ గురుకుల పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యా వారోత్సవాల్లో (శిక్ష సప్తాహ్) భాగంగా బుధవారం పులిగడ్డ గురుకుల పాఠశాలలో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించుకున్నారు. అవనిగడ్డ ఎంఈఓ-2 అన్నపరెడ్డి పిచ్చయ్య కార్య క్రమాన్ని ప్రారంభించగా ప్రధానోపాధ్యాయులుఎస్టీపీ కుమార్, వ్యా యామ ఉపాధ్యాయులు వీర కుమార్ విద్యార్థులతో సాంప్రదాయ ఆటలను ఆడిం చారు. తెలుగు సాంప్రదాయ ఆటలైనటువంటి అష్టా చమ్మ, తొక్కుడు బిళ్ళ, దాగుడుమూతలు, ఏడు పెంకులాట వంటి గ్రామీణ సాంప్రదాయ ఆటలను పిల్లల చేత ఆడించి, గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## హైవే పక్కన మొక్కలు నాటిన స్వచ్ఛ కార్యకర్తలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ జులై 24 :** పర్యావరణణ పరిరక్షణకు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం ద్వారా ఎంతగానో కృషిచేస్తున్నట్లు స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ డాక్టర్ పద్మావతిలు తెలిపారు. బుధవారం తెల్లవారు జామున 3183వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా చల్లపల్లిలో హైవేకి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్కే, పద్మావతిలు మాట్లాడుతూ, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా 2015 నుంచీ చల్లపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించామనీ, నేటి వరకు 27వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ వర్షాకాలంలోనూ మరోసారి విస్తృతస్థాయిలో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. హైవేకి ఇరువైపులా పలు మొక్కలను కార్యకర్తలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు, కవి సూర్యరాయణకు పౌర సన్మానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** సీనియర్ జర్నలిస్టు సాహిత్యాభిలాషి కవి గౌరు ముచ్చు సూర్యనారాయణ కి బుధవారం ఘనంగా పౌర సన్మానం జరిగింది. ఇటీవల కవన జ్యోతి యూ ట్యూబ్ ఛానల్ నిర్వహించిన రామోజీరావు స్మారక కవితల పోటీలలో రాష్ట్ర స్థాయి ద్వితీయ నగదు బహుమతిని పొందిన సూర్యనారాయణను నాగాయలంక లోని శ్రీ ఆర్య వైశ్య సంఘం కల్యాణ మండపంలో స్థానిక జర్నలిస్టులు బాసు లంక బాబు, పేర్ల వేణు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి జర్నలిస్ట్ సంఘ నాయకులు పుట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహశీల్దార్ ఎం.హరనాథ్ బాబు, ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం మాట్లా డుతూ జర్నలిస్టుగా, కవిగా సూర్యనారాయణ సేవలను కొనియాడారు. ఎఎం సీ మాజీ ఛైరన్ మండవ బాలవర్ధిరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న సూర్యనారాయణ కవితలకు పుస్తక రూపం తీసుకువచ్చేందుకు తన వంతు ఆర్థిక సాయం చేస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన కవయిత్రి సబ్బినేని పద్మజ, ఆర్యవైశ్య ప్రముఖులు చిట్టా సాంబ



శివరావు అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, జర్నలిస్టులు వెంకట్,దోవా గోవర్ధన్ స్థానిక నాయ కులు మెండు లక్ష్మణ రావు,వర్రే రాంబాబు, లకనం నాగాంజనేయులు, మం డలి ఉదయ భాస్కర్, అంబటి శ్యామ్ ప్రసాద్, చిట్టా శివ నాగేశ్వరరావు,అన్న పూర్ణయ్య, ఉప్పల బుజ్జి, భోగాది సోమశేఖర్, బండ్రెడ్డి చినబాబు ,కన్నా రాజు తదితరులు పాల్గొనగా,స్థానిక కళాకారులు, సాహిత్యాభిమానులు సూర్య నారాయణను ఘనంగా సన్మానించారు.

# ప్రాచీన క్రీడలతో మానసిక ఉల్లాసం





**గన్నవరం, జూలై 24, మేజర్ న్యూస్ :** శిక్ష సప్తహు వారోత్సవాలలో భాగం గా మూడో రోజు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దావాజీగూడెం నందు క్రీడా దినోత్సవం జరుపుకొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆడే ఆటలు గురించి విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు చందు, విజయ్ కుమారి తెలియచేయడం జరిగింది. ప్రాచీన ఆటలైన అష్టాచ మ్మా, దాగుడుమూతలు, తొక్కుడు బిళ్ళ, ఇసుక పల్ల, ఏడు పెంకులాట, అచ్చం గిల్లాలు మొదలైన ఆటలు విద్యార్థులతోనూ, ఉపాధ్యాయులతోనూ ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయని భవాని పర్యవేక్షితనం జరగటం మిక్కిలి ఆనందకరం. ఈ కార్యక్రమంలో పిల్లలతో పాటుగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆడటం చూపరులకు మిక్కిలి సంతోషం, ఆనందం కలగచేసినారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు చందు, విజయ్ కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినిలకు ఏఎన్ఎంలే తల్లిదండ్రులు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థినిల ఆరోగ్యం, భద్రత పరంగా నిరంతరం సేవలు అందిస్తున్న ఏఎన్ఎంలు విద్యార్థులకు తల్లిదండ్రుల కంటే ఎక్కువ అని సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు కొనియాడారు. బుధవారం సమగ్ర శిక్షా, ఎయిమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో కేజీబీవీల్లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్ఎంలకు ఐదు విడతలుగా మూడు రోజుల పాటు శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఎయిమ్స్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మంగళగిరి డైరెక్టర్ ప్రొ. డా. మాధబనంద కర్, కేజీబీవీ సెక్రటరీ డి. మధు సూదనరావు, కేజీబీవీ, ఎయిమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేజీబీవీల్లో ప్రతి విద్యార్థినికి పౌష్టికాహార లోపం ఏర్పడకుండా రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు అధిగమించేలా సకాలంలో మందులు అందిం చడంలో ముందుండాలని కోరారు. విద్యార్థినులు మానసికంగా ఇబ్బంది గురవుతున్నారంటే ముందుగానే పసిగట్టి వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. విద్యార్థినిలకు ఆరోగ్యం బాగాలేకపోతే అత్యవసరమైతే సమీపంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికైనా తీసుకెళ్లడంలో చొరవ చూపాలి, విద్యార్థినిలకు సురక్షిత తాగునీరు, దోమల భారీ నుండి రక్షణ కల్పించడంలో ప్రిన్సిపల్ కు సమాచారమివ్వాలన్నారు. అనంతరం ఎయిమ్స్ మంగళగిరి డైరెక్టర్ ప్రొ. డా. మాధబనంద కర్ ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యాశాఖ,సమగ్ర శిక్షా తరపున నిర్వహించడం సంతోషం, కేజీబీవీ విద్యార్థినిలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని సూచించారు.